ప్రతి నిత్యం తాజా వార్తలతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక
సుఫల అక్షరం
తెలుగు దినపత్రిక సామాన్యుడి అస్త్రం
Your Ad Here.
ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి
EDITOR & PUBLISHER: 9391690609, OFFICE: 7893003409.
aksharamtsnews@gmail.com .... www.aksharamtelugudaily.com

www.aksharamtelugudaily.com RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం / తెలుగు దినపత్రిక

# SUPHALA AKSHARAM

## ఫిల్మ్ మేకర్స్‌కి బెస్ట్ స్టేట్‌గా తెలంగాణ

ఫిల్మ్, టెలివిజన్ ఎకో సిస్టమ్ మరింత అభివృద్ధి
- షార్ట్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో మంత్రి కోమటిరెడ్డి

హైదరాబాద్,డిసెంబర్19(అక్షరం న్యూస్))
దేశంలోనే ఫిల్మ్ మేకర్స్‌కి బెస్ట్ స్టేట్‌గా తెలంగాణను మార్చాలని రాష్ట్ర సినిమాటో గ్రఫీ మంత్రి కోమటిరెడ్డి

➢ 2వ పేజీలో..

SATURDAY 20TH DECMBER 2025 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 08 ISSUE : 260 COST : 3\- KHAMMAM, TELANGANA

శనివారం 20 డిసెంబర్ 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 260 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI



## ఎంపిలకు స్పీకర్ ఓంబిర్లా తేనీటి విందు

- సరదాగా ముచ్చిటించుకున్న సభ్యులు
- హాజరైన ప్రధాని మోడీ, రాజ్‌నాథ్ సింగ్
- ప్రధాని విదేశీ పర్యటనపై ప్రియాంక ఆరా

న్యూఢిల్లీ,డిసెంబర్19అక్షరం న్యూస్)
పార్లమెంటు శీతాకాల సమావేశాలు మూడువారాల పాటు వాడివేడి చర్చలు, వాకౌట్లు, నిరసనల మధ్య ముగిసాయి. ఉభయసభలు నిరవధికంగా వాయిదా పడటంతో సభలోని వాతావరణాన్ని తేలిక చేసేందుకు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా శుక్రవారం ఉదయం ఎంపీలందరికీ తన నివాసంలో తేనేటి విందు ఇచ్చారు. గత సమావేశాల మాదిరిగా కాకుండా ఈ టీపార్టీకి విపక్ష ఎంపీలు కూడా హాజరయ్యారు. స్నేహపూర్వక వాతావరణంలో సరదా ముచ్చట్లతో సభ్యులంతా సందడిగా గడిపారు. లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ జర్మనీ పర్యటనలో ఉండటంతో కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా స్పీకర్ ఇచ్చిన టీపార్టీలో పాల్గొన్నారు. విపక్షం తరఫున ప్రాతినిధ్యం వహించారు. 20 నిమిషాల పాటు జరిగిన ఈ సమావేశంలో ఓం బిర్లా, మోదీతో పాటు రాజ్‌నాథ్ సింగ్ కూర్చుని ఉండగా ఆయన పక్కన ప్రియాంక ఆసీనులయ్యారు. తన నియోజకవర్గం వయనాడ్ నుంచి తెచ్చుకున్న ఒక మూలికను ఎలర్జీ రాకుండా

➢ మిగతా 2వ పేజిలో..

## ఉద్యోగ నియామకాల్లో

# పారదర్శకతకు పెద్దపీట

- సమస్యలపై వేగంగా స్పందించి..చర్యలు తీసుకోవాలి
- వికసిత భారత్ లక్ష్య సాధనలో సర్వీస్ కమిషన్ల పాత్ర కీలకం
- పబ్లిక్ సర్వీస్ కమిషన్ల జాతీయ సదస్సులో రాష్ట్రపతి ముర్ము




హైదరాబాద్ డిసెంబర్19అక్షరం న్యూస్)
ఉద్యోగ నియామకాల విషయంలో పబ్లిక్ సర్వీస్ కమిషన్లు వేగంగా స్పందిస్తున్నాయని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము అన్నారు. రామోజీ ఫిల్మ్‌సిటీలో నిర్వహించిన పబ్లిక్ సర్వీస్ కమిషన్ల జాతీయ సదస్సుకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సదస్సులో పాల్గొనడం గౌరవంగా భావిస్తున్నా. 1950 తర్వాత యూపీఎస్సీ, పబ్లిక్ సర్వీస్ కమిషన్ల ఏర్పాటు మొదలైంది. ఈ విషయంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కీలక పాత్ర పోషించారు. నియామకాల్లో పారదర్శకతకు అత్యంత ప్రాధాన్యమివ్వాలి. ఎదురవుతున్న సవాళ్లకు త్వరితగతిన పరిష్కారం అవసరం అని రాష్ట్రపతి అన్నారు. నియామకాల్లో పారదర్శకత, ప్రజల్లో విశ్వసనీయత పెంచడంపై దృష్టి సారించాలని పబ్లిక్ సర్వీస్ కమిషన్లకు భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సూచించారు.నియామకాల్లో ఎదురవుతున్న సవాళ్లకు త్వరితగతిన పరిష్కరించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. 2047 వికసిత భారత్ లక్ష్య సాధనలో పబ్లిక్ సర్వీస్ కమిషన్ల పాత్ర కీలకమని పేర్కొన్నారు. అలాగే నియామకాల్లో పారదర్శకత, నైతికత అవసరమని స్పష్టం చేశారు. నైపుణ్యాలు నేర్పవచ్చని కానీ సమగ్రత లోపాన్ని మాత్రం భర్తీ చేయలేమన్నారు. టెక్నాలజీ సవాళ్లను ఎదుర్కొనేలా పబ్లిక్ సర్వీస్ కమిషన్లు ముందస్తు ప్రణాళికలు రూపొందించాలని కమిషన్ చైర్మన్లకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సూచించారు. రెండు రోజుల పాటు ఈ సదస్సు జరగనుంది. దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్లు.. ఈ సదస్సుకు హాజరయ్యారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్లు ఎదుర్కొంటున్న

➢ మిగతా 2వ పేజిలో..



## ఆ ఐదు గ్రామాలను తెలంగాణలో కలపండి

- పెద్దవాగు ప్రాజెక్ట్ ఆధునీకరణ పనులు పూర్తి చేయాలి
- చంద్రబాబుకు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత వినతి
- ప్రసాద్ స్కీంలో భద్రాచలానికి 200 కోట్లు విడుదల చేయండి
- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత

➢ 2వ పేజిలో..

## 41మంది మావోయిస్టుల లొంగుబాటు

- డిజిపి శివధర్ ఎదుట లొంగిన నక్సల్స్
- లొంగిన వారిలో రాష్ట్ర కమిటీ కార్యదర్శి ఎర్రగొల్ల రవి
- కామారెడ్డికి చెందిన వ్యక్తిగా గుర్తింపు



హైదరాబాద్‌డిసెంబర్19అక్షరం న్యూస్)
నిషేధిత మావోయిస్టు పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి సమక్షంలో 41 మంది మావోయిస్టు ఆయుధాలతో సహా లొంగిపోయారు. వీరిలో బటాలియన్, వివిధ

➢ మిగతా 2వ పేజిలో..

## నిజామాబాద్ జిల్లాలో దొంగనోట్ల కలకలం

- క్రాప్‌లోన్ కట్టేందుకు వెళ్లిన రైతు వద్ద దొంగనోట్లు
- మొన్నటి సర్పంచ్ ఎన్నికల్లో పంచినవిగా అనుమానం
- పోలీసులకు ఫిర్యాదు చేయడంతో దర్యాప్తు ప్రారంభం

నిజామాబాద్, డిసెంబర్19అక్షరం న్యూస్)
బ్యాంక్ రుణం కట్టేందుకు వచ్చిన వ్యక్తి దగ్గర అన్నీ దొంగనోట్లు ఉండడంతో అధికారులు ఖంగుతిన్నారు. వెంటనే పోలీసులకు ఫోన్ చేసి ఫిర్యాదు చేశారు. బ్యాంకులో పంట రుణం చెల్లించేందుకు తీసుకొచ్చిన నగదు పూర్తిగా దొంగ నోట్లుగా బ్యాంకు అధికారులు గుర్తించారు. రైతు తీసుకొచ్చిన రూ. 2,08,500 లలో అన్నీ రూ.500 నోట్లు నకిలీగా తేల్చారు. ఈ ఘటన నిజామాబాద్ జిల్లా వర్ని మండల కేంద్రంలో చోటు చేసుకుంది. బ్యాంకు అధికారులు వర్ని పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. నిజామాబాద్ జిల్లాలోని జలాల్పూర్ గ్రామానికి చెందిన రైతు నరెడ్ల చిన్నసాయిలు పంట రుణం చెల్లించేందుకు గురువారం సాయంత్రం వర్ని మండల కేంద్రంలోని కెనరా బ్యాంకుకు రూ. 2,08,500 తీసుకొచ్చాడు. ఈ క్రమంలో నగదును చెల్లించేందుకు క్యాష్ కౌంటర్‌లో ఇచ్చాడు. క్యాష్ కౌంటింగ్ యంత్రంలో నోట్లను లెక్కిస్తుండగా నకిలీ నోట్లు వచ్చాయి. అప్రమత్తమైన బ్యాంకు అధికారులు, సిబ్బంది డబ్బు ఎక్కడి నుంచి తెచ్చావని రైతును ప్రశ్నించడంతో అక్కడి నుంచి పరారయ్యాడు. రైతు తీసుకొచ్చిన రూ. 500 నోట్లను బ్యాంకు సిబ్బంది క్షుణ్నంగా పరిశీలించగా.. అవన్నీ నకిలీ నోట్లేనని గుర్తించారు. నాలుగు రూ.500 నోట్ల కట్టలపై ఒక్కొక్క కట్టపై ఒకేరకమైన క్రమసంఖ్య ఉండటాన్ని

➢ మిగతా 2వ పేజిలో..

## పంచాయతీలకు సెలవ్.. పెట్టండి

- ఎంపిటిసి,జడ్పీటిసిలకు ప్రిపేర్ కండి
- గులాబీ జెండాను హత్తుకున్న ప్రజలు
- ఇక అన్ని ఎన్నికల్లో మనమే గెలవాలి
- గెలిచిన సర్పంచ్‌ల అభినందనలో కెటిఆర్

రాజన్నసిరిసిల్ల,డిసెంబర్19అక్షరం న్యూస్)పార్లమెంట్ ఎన్నికల్లో గెలవడం సులభం కానీ.. పంచాయతీ ఎన్నికల్లో గెలవడం కష్టమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు సిరిసిల్ల జిల్లాలో కాంగ్రెస్ 10 సీట్లు గెలవలేదని.. కానీ ఇప్పుడు బీఆర్ఎస్ 80 గ్రామాల్లో గెలిచిందని తెలిపారు. సిరిసిల్ల నియోజకవర్గంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు, వార్డు సభ్యులతో రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్‌లో సమావేశమైన కేటీఆర్.. వారికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీ ఎన్నికలు అయిపోయాయి కాబట్టి.. పగలు, పంచాయితీలో పక్కనబెట్టి కలిసికట్టుగా ఉండాలని పిలుపునిచ్చారు. సిరిసిల్ల ప్రజలు గులాబీ జెండాను గుండెలను హత్తుకున్నారని కేటీఆర్ అన్నారు. పంచాయతీ ఎన్నికల్లో కొన్ని

➢ మిగతా 2వ పేజిలో..



## ప్రజావాణితో సమస్యలకు పరిస్కారం

- 74శాతం ఫిర్యాదులు పరిష్కరించాం
- రెండేళ్ల ప్రజావాణి వార్షికోత్సవంలో భట్టి



హైదరాబాద్,డిసెంబర్19అక్షరం న్యూస్)
ఇందిరమ్మ రాజ్యంలో ప్రజా సమస్యల పరిష్కారమే రాష్ట్ర ప్రభుత్వం ధ్యేయమని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఇందుకోసం తామంతా అహరహం శ్రమిస్తున్నామని అన్నారు. అలాగే సమస్యల పరిష్కారానికి ప్రజావాణి ప్రారంభించిన రెండేళ్లల్లో ఇప్పటి వరకు 74 శాతం ఫిర్యాదులు పరిష్కరించామని

➢ మిగతా 2వ పేజిలో..

➢ మిగతా 2వ పేజిలో..

# 41మంది మావోయిస్టుల లొంగుబాటు

➢ మొదటి పేజీ తరువాయి



డివిజనల్, ఏరియా కమిటీ స్థాయి నాయకులు కూడా ఉన్నారు. మొత్తం 24 ఆయుధాలు, 733 తూటాలు, 8 బీజీఎల్ షెల్స్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. లొంగిపోయిన మావోయిస్టుల్లో ఇద్దరు తెలంగాణ వాళ్లు ఉండటం గమనార్హం. పోలీసుల వివరాల ప్రకారం.. లొంగిపోయిన వారిలో ఆరుగురు డివిజనల్/కంపెనీ స్థాయి కమిటీ సభ్యులు, 12 మంది ఏరియా/ప్లాటూన్ కమిటీ సభ్యులు, 23 మంది సాధారణ పార్టీ సభ్యులు ఉన్నారు. ఇన్సాస్ ఎల్ఎంజీ, ఏకే47, ఎస్ఎల్ఆర్, ఇన్సాస్ రైఫిళ్లు, .303 రైఫిళ్లు తదితర ఆయుధాలు లొంగుబాటులో భాగంగా అప్పగించారు. మావోయిస్టు పార్టీలో సంస్థాగత బలహీనత, నాయకత్వంపై నమ్మకం తగ్గడం, అడవుల్లో తీవ్ర జీవన కష్టాలు, భద్రతా బలగాల ఒత్తిడి కారణంగానే తాము ప్రధాన జనజీవనంలోకి రావాలని నిర్ణయించుకున్నట్లు లొంగిపోయిన మావోయిస్టులు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చిన పిలుపుకు స్పందనగా ఈ నిర్ణయం తీసుకున్నామని పేర్కొన్నారు. లొంగిపోయిన వారికి రాష్ట్ర పునరావాస విధానం ప్రకారం డివిజనల్ కమిటీ సభ్యులకు రూ.5 లక్షలు, ఏరియా కమిటీ సభ్యులకు రూ.4 లక్షలు, పార్టీ సభ్యులకు రూ.లక్ష చొప్పున ప్రోత్సాహకం అందించనున్నారు. ఆయుధాలపై అదనపు రివార్డు కూడా ఇవ్వనున్నారు. మొత్తంగా రూ.1.46 కోట్లకు పైగా నగదు ప్రోత్సాహకాలు లభించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ లొంగుబాటుతో తెలంగాణలో మావోయిస్టు కార్యకలాపాలు మరింత బలహీనపడతాయని, మిగిలిన అజ్ఞాత కేడర్లు కూడా హింసను వీడి జనజీవనంలోకి రావాలని పోలీసులు పిలుపునిచ్చారు.నక్సలిజాన్ని రూపుమాపేందుకు, మావోయిస్టులను ఏరివేసేందుకు కేంద్రం ఆపరేషన్ కగార్ ను తీసుకొచ్చిన విషయం తెలిసిందే. ఇప్పటికే ఎంతోమంది మావోలు భద్రతబలగాల ఎన్ కౌంటర్ లో మృతిచెందారు. మరికొందరు పోలీసుల ఎదుట లొంగిపోయారు. ఈ క్రమంలో తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి ఎదుట 40 మంది మావోయిస్టులు లొంగిపోయారు. డీజీపీ సమక్షంలో జనజీవన స్రవంతిలో మావోయిస్టులు కలిసిపోయారు.. లొంగిపోయిన వాళ్లలో ముగ్గురు రాష్ట్రస్థాయి లీడర్లు.. కొందరు హిడ్మా బెటాలియన్ కమాండర్స్ ఉన్నారు. లొంగిపోయిన వారిలో కామారెడ్డికి చెందిన రాష్ట్ర కమిటీ కార్యదర్శి ఎర్రగొల్ల రవి, ఒడిశా, ఛత్తీస్‌గఢ్‌కు చెందిన ఆరుగురు డివిజన్ కమిటీ సభ్యులు, ఇద్దరు తెలంగాణ వాసులు ఉన్నారు. మిగతా మావోయిస్టులంతా ఛత్తీస్‌గఢ్‌కు చెందిన వారిగా డీజీపీ శివధర్‌రెడ్డి పేర్కొన్నారు. మావోయిస్టుల వద్ద నుంచి 24 తుపాకులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. లొంగిపోయిన వారిలో ఇద్దరు సెంట్రల్ విజన్ కమాండర్లు ఉన్నట్లు డీజీపీ వెల్లడించారు. తెలంగాణ పోలీసుల మేజర్ ఆపరేషన్ సక్సెస్ తో మావోయిస్ట్ పార్టీ కి మరో ఎదురు దెబ్బ తగిలినట్లైంది.

# ప్రజావాణితో సమస్యలకు పరిష్కారం

➢ మొదటి పేజీ తరువాయి

తెలిపారు. బేగంపేట ప్రజాభవన్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి ప్రజావాణి 2వ వార్షికోత్సవానికి భట్టి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి, ప్రజావాణి ఇన్‌ఛార్జి దివ్యదేవరాజన్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు లబ్దిదారుల తమ అనుభవాల పంచుకున్నారు. అంకితభావంతో సేవలు అందించి.. ఫిర్యాదుల పరిష్కారానికి కృషి చేసిన అధికారులను సన్మానించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ... రాష్ట్రంలోని వివిధ వర్గాల నుంచి వస్తున్న అనేక సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక సాఫ్ట్‌వేర్ రూపొందించి, అన్ని శాఖలతో సమన్వయం చేస్తున్నామని తెలిపారు. ప్రజావాణికి స్పందన లేదని విపక్షాలు దుష్ప్రచారం చేస్తున్నాయని ఆక్షేపించారు. ఎంత దుష్ప్రచారం చేసినా ప్రజా సమస్యలు పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. అధికారానికి దూరమైన విపక్షం ఎన్ని విమర్శలు చేసినా.. తాము మరింత ముందుకు వెళ్తామన్నారు. పోరాడి తెచ్చుకున్న తెలంగాణలో వనరులు ప్రజలకు ఉపయోగపడేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజావాణి విజయవంతం చేసిన చిన్నారెడ్డి, దివ్యాదేవరాజన్‌కు భట్టి అభినందనలు తెలిపారు.

# ఫిల్మ్ మేకర్స్‌కి బెస్ట్ స్టేట్‌గా తెలంగాణ

➢ మొదటి పేజీ తరువాయి

వెంకట్ రెడ్డి అన్నారు. తెలంగాణలో ఫిల్మ్, టెలివిజన్ ఎకో సిస్టమ్‌ను మరింత అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. సులభంగా, సౌకర్యవంతంగా సినిమాల నిర్మాణానికి తెలంగాణ ఎంతో అనుకూలంగా మారిందన్నారు. సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు సహా పలువురు సినీ ప్రముఖులు, విశ్లేషకులతో కలిసి హైదరాబాద్ ప్రసాద్ ఐమ్యాక్స్‌లో హైదరాబాద్ ఇంటర్నేషనల్ షార్ట్ ఫిల్మ్ ఫెస్టివల్ మొదటి ఎడిషన్‌ను లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడిన మంత్రి వెంకట్ రెడ్డి.. ఈ కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. హైదరాబాద్ ఇంటర్నేషనల్ షార్ట్ ఫిల్మ్ ఫెస్టివల్ – 2025.. మన హైదరాబాద్‌కు, మన తెలంగాణకు ఒక మంచి ఆరంభం అని పేర్కొన్నారు. హైదరాబాద్ అంటేనే సినిమాగా పేరుగాంచింద న్నారు. దేశం నలుమూలల నుంచి ఇక్కడికి వచ్చి సినిమాలు చేస్తున్నారని పేర్కొన్నారు. పెద్ద సినిమాలు ఒకవైపు.. షార్ట్ ఫిల్మ్స్ మరోవైపు తీయడం వల్ల హైదరాబాద్ పేరు ప్రఖ్యాతలు మరింత పెరుగుతున్నాయని చెప్పుకొచ్చారు. కొత్త టాలెంట్ ఎక్కువగా షార్ట్ ఫిల్మ్స్ నుంచి వస్తోందన్నారు మంత్రి. షార్ట్ ఫిల్మ్స్ యువతకు ఫ్రీడమ్ ఇస్తాయని.. కొత్తగా ఆలోచించడానికి.. కొత్తగా ట్రై చేయడానికి.. తమ కథని తమ స్టైల్‌లో చెప్పడానికి.. అవకాశాన్ని కల్పిస్తాయన్నారు కోమటిరెడ్డి. ఈరోజు పెద్ద స్థాయిలో ఉన్న చాలామంది ఫిల్మ్ మేకర్స్ మొదట షార్ట్ ఫిల్మ్స్‌తోనే మొదలుపెట్టారని గుర్తు చేశారు మంత్రి. సినిమాటోగ్రఫీ మంత్రిగా తాను ఒక విషయం స్పష్టంగా చెప్తున్నానని.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం సినిమా రంగానికి పూర్తి మద్దతుగా ఉంటుందని భరోసా ఇచ్చారాయన. 'మంచి టాలెంట్‌కు అవకాశం రావాలి.. యువ ఫిల్మ్ మేకర్స్ ముందుకు రావాలి.. వాళ్లకు సరైన ప్లాట్‌ఫామ్ ఉండాలి.. అదే మా ప్రభుత్వ ఆలోచన.' అని ఉద్ఘాటించారు మంత్రి కోమటిరెడ్డి. తమ లక్ష్యం చాలా సింపుల్ అని.. దేశంలోనే ఫిల్మ్ మేకర్స్‌కి బెస్ట్ స్టేట్‌గా తెలంగాణను మార్చాలన్నారు. అనుమతులు ఈజీగా ఉండాలి. సదుపాయాలు బాగుండాలి. అందుకోసం ప్రభుత్వం సీరియస్‌గా పని చేస్తోంది. ఈ ఫెస్టివల్‌లో నాకు ప్రత్యేకంగా నచ్చిన విషయం ఒకటి ఉంది.

# ఫోన్ ట్యాపింగ్ కేసు.. ప్రభాకర్ రావు కస్టోడియల్ పొడిగింపు

న్యూఢిల్లీ,డిసెంబర్ 19 తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో కీలక నిందితుడు, ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు కస్టోడియల్ విచారణ గడువును మరోవారం రోజుల పాటు పొడిగించింది సుప్రీం కోర్టు. డిసెంబర్ 25 వరకు కస్టోడియల్ విచారణ చేసేందుకు సుప్రీంకోర్టు అనుమతి ఇచ్చింది. గురువారం ప్రభాకర్ రావు వారం రోజుల కస్టోడియల్ విచారణ పూర్తి అయిన విషయం తెలిసిందే. అయితే ట్యాపింగ్ కేసులో మరికొన్ని రోజులు విచారణ చేయాలని సుప్రీంకోర్టును సిట్ కోరింది. వారం రోజుల కస్టోడియల్ విచారణ రిపోర్ట్‌ను ఉన్నత న్యాయస్థానానికి సిట్ అందజేసింది. దీంతో ప్రభాకర్ రావు కస్టోడియల్ విచారణను వారం రోజుల పాటు పొడిగింపుకు సుప్రీం కోర్టు అనుమతి ఇచ్చింది. డిసెంబర్ 26న పోలీస్ కస్టడీ నుంచి ప్రభాకర్ రావును విడుదల చేయాలని.. తదుపరి విచారణ వరకు ఎలాంటి వ్యతిరేక చర్యలు తీసుకోవద్దని స్పష్టం చేసింది. పోలీసుల దర్యాప్తుకు సహకరించాలని ప్రభాకర్ రావును సుప్రీంకోర్టు ఆదేశించింది. అంతేకాకుండా ఇంటి నుంచి ఆహారం తెచ్చుకునేందుకు, అవసరమైన మందులు తీసుకునేందుకు ప్రభాకర్ రావుకు సుప్రీం కోర్టు అనుమతి ఇచ్చింది. కాగా.. కొత్త సిట్ ఏర్పాటుతో ట్యాపింగ్ కేసు మరింత వేగవంతంగా విచారణ జరిగే అవకాశం ఉంది. హైదరాబాద్ సీపీ సజ్జనార్ నేతృత్వంలో సిట్ విచారణ కొనసాగనుంది. కొత్తగా ఏర్పాటు చేసిన సిట్‌లో 9 మంది అధికారులు ఉన్నారు. సీపీ సజ్జనార్‌తో పాటు రామగుండం సీపీ అంబరి కిషోర్ జా కూడా సిట్‌లో ఉన్నారు. గతంలో వెస్ట్ జోన్ డీసీపీగా ఉన్న సమయంలో ఫోన్ ట్యాపింగ్ కేసులో సిద్ధిపేట సీపీ విజయ్ కుమార్ కీలకంగా వ్యవహరించిన విషయం తెలిసిందే. మాదాపూర్ డీసీపీ రితి రాజ్, మహేశ్వరం డీసీపీ నారాయణ రెడ్డితో పాటు రవీందర్, వెంకట గిరి, కేఎస్ రావు, శ్రీధర్, నాగేందర్ రావుతో కొత్త సిట్ ఏర్పాటు అయ్యింది.

# పంచాయతీలకు సెలవ్.. పెట్టండి

➢ మొదటి పేజీ తరువాయి

చోట్ల రెండు వైపులా బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులే నిలబడ్డారని తెలిపారు. త్వరలోనే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు జరగబోతున్నాయని పేర్కొన్నారు. గ్రామ పంచాయతీకి, మండల పరిషత్‌కు అనుసంధానకర్త ఎంపీటీసీ అని కేటీఆర్ తెలిపారు. అలాగే జిల్లా పరిషత్‌కు, మండల పరిషత్‌కు సమన్వయకర్త జడ్పీటీసీ అని పేర్కొన్నారు. పంచాయతీ ఎన్నికలతో పంచాయితీలు పక్కనపెట్టాలని సూచించారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపు కోసం కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. పల్లెపల్లెనా డంపింగ్ యార్డులు, ప్రగతి వనాలు ఏర్పాటు చేశామని కేటీఆర్ గుర్తుచేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక పల్లెలు నిర్వీర్యం అయ్యాయని విమర్శించారు.సిరిసిల్లలో ఉన్న 57 ఎంపీటీసీ స్థానాలు గెలిచేలా కార్యకర్తలు కృషి చేయాలని పిలుపు నిచ్చారు. అందరూ కలిసి కాంగ్రెస్‌పై కొట్లాడాలన్నారు. గులాబీ గెలుపును చూసి కాంగ్రెస్ పరేషన్ అయితోందని తెలిపారు. ఓడిపోయిన అభ్యర్థులు కూడా ధైర్యంగా ఉండాలని ధైర్యం చెప్పారు. రానున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో పోటీచేయాలన్నారు. పాత తరం నాయకులు, కొత్త తరాన్ని కలుపుకుంటూ ముందుకుపోవాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అప్పటికప్పుడు మాటలు మారుస్తున్నారని కేటీఆర్ అన్నారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న రేవంత్ రెడ్డి మొదట 66 శాతం సర్పంచ్ స్థానాలు గెలిచామని చెప్పారని తెలిపారు. వెంటనే మాటమార్చి స్థానిక ఎన్నికలతో పార్టీకి సంబంధం లేదంటున్నాడని విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి లాగే ఫిరాయింపు ఎమ్మెల్యేలు కూడా మాటలు మారుస్తున్నారని అన్నారు. అభివృద్ధి కోసం కాంగ్రెస్‌లో చేరానని కడియం శ్రీహరి, పోచారం శ్రీనివాస్ రెడ్డి చెప్పారని గుర్తుచేశారు. ఇప్పుడు మాటమార్చి బీఆర్ఎస్‌లోనే ఉన్నామని చెబుతున్నారని తెలిపారు. ఏ పార్టీలో ఉన్నారో చెప్పుకోలేని పరిస్థితిలో కడియం, పోచారం ఉన్నారని విమర్శించారు. గడ్డిపోచలాంటి పదవి కోసం చూరుకు గబ్బిలాల్లా వేలాడుతున్నారని ఎద్దేవా చేశారు.గెలుపు కోసం కాంగ్రెస్ ఎన్ని అరాచకాలు చేసినా ప్రజలు మాత్రం బీఆర్ఎస్‌తోనే ఉన్నారని కేటీఆర్ స్పష్టం చేశారు. స్థానిక ఎన్నికల్లో గులాబీ ప్రభంజనమే అందుకు నిదర్శనమని చెప్పారు. సర్పంచ్ అయినా ఎమ్మెల్యే, ఎంపీలు అయినా ప్రజల కోసమే పనిచేయాలని అన్నారు. ప్రతిపైసా ప్రజల కోసమే ఖర్చు పెట్టాలని సూచించారు. ఐదు అంచెల్లో ప్రభుత్వాన్ని ఎలా నడపాలో అంబేద్కర్ రాజ్యాంగంలో చెప్పారని గుర్తుచేశారు. కేంద్రం పైసలు

ఇయ్యకున్నా.. రాష్ట్ర నిధులు ఉంటాయని తెలిపారు. గ్రామ పంచాయతీ నిధులు ఫైనాన్స్ కమిషన్ నుంచి వస్తాయని పేర్కొన్నారు. దాన్ని ఆపే హక్కు ఎమ్మెల్యేలకు లేదు.. సీఎం రేవంత్ రెడ్డికి కూడా ఉండదని స్పష్టం చేశారు.

# ఉద్యోగ నియామకాల్లో పారదర్శకతకు పెద్దపీట

➢ మొదటి పేజీ తరువాయి

, పరీక్షల నిర్వహణలో అనుసరించాల్సిన పద్ధతులు, పరస్పర సహకారంపై ఈ సదస్సులో చర్చించనున్నారు. సదస్సుకు హాజరైన రాష్ట్రపతి ముర్ముకు రామోజీ ఫిలిం సిటీలో ఘన స్వాగతం పలికారు. ఆమె వెంట తెలంగాణకు చెందిన పలువురు మంత్రులతోపాటు ఉన్నతాధికారులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మయూపీఎస్సీ ఛైర్మన్ అజయ్‌కుమార్, యూపీఎస్సీ కార్యదర్శి శశి రంజన్ కుమార్ తదితరులు హాజరయ్యారు. ఈ సదస్సు శనివారంతో ముగియనుంది. ఈ సదస్సుకు భారత ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ హాజరుకానున్నారు. అంతకుముందు బొల్లారం రాష్ట్రపతి భవన్ నుంచి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము రామోజీ ఫిల్మ్‌సిటీకి చేరుకున్నారు. దేశంలోని పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఛైర్‌పర్సన్ల జాతీయ సదస్సుకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. శీతాకాల విడిది కోసం హైదరాబాద్ వచ్చిన ద్రౌపదీ ముర్ము.. బొల్లారంలోని రాష్ట్రపతి నిలయం నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో రామోజీ ఫిల్మ్‌సిటీకి చేరుకున్నారు. రాష్ట్రపతి వెంట గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, మంత్రి సీతక్క ఉన్నారు. దేశంలో పబ్లిక్ సర్వీస్ కమిషన్లు ఎదుర్కొంటున్న సవాళ్లపై చర్చించారు. సదస్సు అనంతరం సాయంత్రం రామోజీ ఫిల్మ్‌సిటీలో వివిధ ప్రదేశాలను ద్రౌపదీ ముర్ము సందర్శించారు.

# ఆ ఐదు గ్రామాలను తెలంగాణలో కలపండి

భద్రాద్రి కొత్తగూడెం,డిసెంబర్ 19 అక్షరం న్యూస్)

పరిపాలన సౌలభ్యం కోసం ఐదు గ్రామాలను భద్రాచలంలో కలపాలని ఏపీ సీఎం చంద్రబాబుకు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత విజ్ఞప్తి చేశారు. అలాగే అశ్వరావుపేట పెద్దవాగు ప్రాజెక్ట్ ఆధునీకరణ పనులు పూర్తి చేయాలని రెండు రాష్ట్ర ప్రభుత్వాలకు వినతి చేశారు. ప్రసాద్ స్కీంలో భద్రాచలం రామాలయానికి రెండు వందల కోట్లు నిధులు కేటాయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివాసులు, గిరిజనుల సంక్షేమం కోసం చేసిన ఖర్చులపై సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి సీతక్క శ్వేతపత్రం విడుదల చేయాలని కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. జాగృతిబాటలో భాగంగా ఆమె జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా శుక్రవారం నాడు మీడియాతో మాట్లాడుతూ.. రేవంత్ పాలనలో ఆదివాసులు, గిరిజనులకు ఏం చేశారో వెల్లడించాలన్నారు. సింగరేణి పుట్టినిల్లు ఇల్లందులో కొత్త బొగ్గు బావులు మొదలు పెట్టాలని అన్నారు. సింగరేణి కార్మికులు సంక్షేమం కోసం కాకుండా సీఎం రేవంత్ ఫుట్ బాల్ కోసం పది కోట్లు ఖర్చు చేశారని ఆరోపించారు. ముగ్గురు మంత్రులు ఉన్న జిల్లాలో కొత్తగూడెంకు ప్రాధాన్యం లేదని విమర్శించారు. ఒక మంత్రి కొత్తగూడెంను దత్తత తీసుకోవాలని.. కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రిలో సౌకర్యాలు పెంచాలన్నారు. మణుగూరు ఓసీ 2 ప్రైవేటీకరణ అడ్డుకుంటామని స్పష్టం చేశారు. సీతారామ ప్రాజెక్టు నీళ్లు భద్రాద్రి జిల్లాలో పొలాలకు అందించాలని డిమాండ్ చేశారు. ఆంధ్రాలో విలీనమైన ఎటపాక పురుషోత్తమ పట్నం, గుండాల, పిచుకులపాడు, కన్నాయిగూడెం గ్రామాలను భద్రాచలంలో కలపాలన్నారు. ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీకి నిధులు ఎందుకు విడుదల చేయలేదని ప్రశ్నించారు. కొత్తగూడెంలో ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటులో గత ప్రభుత్వం, ఈ ప్రభుత్వం నిర్లక్ష్యం చేశాయని విమర్శించారు. కొత్తగూడెం బైపాస్ రోడ్డు త్వరగా పూర్తి చేయాలన్నారు. ఆదివాసులు, గిరిజనులకు రిజర్వేషన్లు ఉన్నాయని వారిని నిర్లక్ష్యం చేయొద్దన్నారు. సింగరేణి నిర్వాసిత గ్రామాల ప్రజలకు న్యాయం చేయాలని కవిత డిమాండ్ చేశారు.

# ఐటి ఉద్యోగులే టార్గెట్‌గా గంజాయి సరఫరా

### రాయదుర్గలో భారీగా గంజాయి స్వాధీనం

హైదరాబాద్,డిసెంబర్ 19అక్షరం న్యూస్)

రాష్ట్రంలో గంజాయి సరఫరాను అడ్డుకునేందుకు పోలీసులు అనేక రకాలుగా చర్యలు తీసుకుంటున్నారు. గంజాయిని అమ్ముతున్నా, కొనుగోలు చేసినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరికలు జారీ చేస్తున్నారు. అయినప్పటికీ ఎక్కడో చోట గంజాయి సరఫరా జరుగుతూ పట్టుబడటం పోలీసులకు సవాల్‌గా మారింది. తాజాగా నగరంలోని రాయదుర్గం పోలీస్‌స్టేషన్‌లో భారీగా గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఐటీ ఉద్యోగులే టార్గెట్‌గా గంజాయి సరఫరా చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. పక్కా సమాచారంతో రంగంలోకి దిగిన మాదాపూర్ ఎస్వోటీ పోలీసులు.. గంజాయి సరఫరా చేస్తున్న సోహెల్ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. నిందితుని వద్ద నుంచి 17 కేజీల గంజాయి, 2 గ్రాముల ఎండీఎంఏ (ఓఆఓం) డ్రగ్‌ను స్వాధీనం చేసుకున్నారు. మహారాష్ట్రలోని నాందేడ్ నుంచి గంజాయి తెచ్చి ఐటీ ఉద్యోగులకు నిందితుడు సోహెల్ సరఫరా చేస్తున్నట్లు పోలీసుల విచారణలో బయటపడింది. సోహెల్‌తో పాటు గంజాయి వినియోగించిన ఐదు మంది కస్యూమర్లను అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసిన రాయదుర్గం పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# ఎంపిలకు స్పీకర్ ఓంబిర్లా తేనీటి విందు

➢ మొదటి పేజీ తరువాయి

తీసుకుంటూ ఉంటానని ప్రియాంక వివరించారట. మోదీ ఇటీవల జరిపిన ఇథియోపియా, జోర్డాన్, ఒమన్ పర్యటన గురించి ప్రియాంక అడగగా, బాగా జరిగిందని ఆయన బదులిచ్చారు. సమాజ్‌వాదీ పార్టీ నేత ధర్మేంద్ర యాదవ్, ఎన్‌సీపీ (ఎస్పీ) నేత సుప్రియా సులే, సీపీఐ నేత డి.రాజా కూడా సమావేశం లో పాల్గొన్నారు. శీతాకాల సమావేశాలను మరికొద్ది రోజులు పొడిగించి ఉండాల్సిందని ధర్మేంద్ర యాదవ్ అభిప్రాయపడగా, ఆయనకు గొంతు నొప్పి రాకుండా ఇక్కడితో ముగించామని మోదీ సరదాగా బదులిచ్చారు. బాగా ప్రిపేర్ అయి సభకు వచ్చారంటూ ఎన్‌కే రామచంద్రన్ తదితర విపక్ష ఎంపీలను పీఎం అభినందించారు. పాత పార్లమెంటు భవనంలో మాదిరిగానే న్యూ పార్లమెంట్ బిల్డింగ్‌లో ఎంపీల కోసం ఒక సెంట్రల్ హాల్ చేర్చాలని పలువురు ఎంపీలు మోదీని కోరారు. సెంట్రల్ హాలులో ఎంపీలు, రిటైర్‌మెంట్ అయిన ఎంపీలు చర్చించుకునే వారు. దీనిపై మోదీ సరదాగా స్పందించారు. అది రిటైర్‌మెంట్ తర్వాత కదా...ఇంకా మీరు చాలా సేవ చేయాల్సి ఉంది.. అని అనడంతో సమావేశంలో నవ్వులు వెల్లివిరిసాయి. విపక్ష పార్టీ సభ్యులను సభలో మాట్లాడేందుకు అనుమతించడం లేదని ఆరోపిస్తూ గత పర్యాయం స్పీకర్ టీ పార్టీని రాహుల్, ఇతర విపక్ష నేతలు బాయ్‌కాట్ చేశారు. అయితే ఈసారి పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో విపక్షాల విషయంలోనూ స్పీకర్ సముచితంగా వ్యవహరించారని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే అభిప్రాయ పడ్డారని, స్పీకర్ టీపార్టీకి విపక్ష ఎంపీలంతా తప్పనిసరిగా హాజరుకావాలనే నిర్ణయం తీసుకున్నారని తెలుస్తోంది.

# నిజామాబాద్ జిల్లాలో దొంగనోట్ల కలకలం

➢ మొదటి పేజీ తరువాయి

గుర్తించారు. దీంతో నకిలీనోట్లని నిర్ధరించి గురువారం రాత్రి వర్ని పోలీసులకు ఫిర్యాదు చేశారు. బ్యాంకు అధికారి పంకజ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. నకిలీ నోట్ల వ్యవహారం వర్ని మండలంలో కలకలం సృష్టించింది. పరారీలో ఉన్న రైతు కోసం పోలీసులు గాలిస్తున్నారు. అయితే ఇదంతా మొన్నటి పంచాయితీ ఎన్నికల్లో పంచిన డబ్బుగా చర్చిస్తున్ఆరు. ఈజీగా డబ్బు సంపాదించేందుకు కొందరు కేటుగాళ్లు నకిలీ నోట్ల ప్రింటింగ్ కు పాల్పడుతున్నారు. దొంగనోట్లను ముద్రించి గుట్టుచప్పుడు కాకుండా చలామణిలోకి తీసుకొస్తున్నారు. సర్పంచ్ ఎన్నికల్లో జోరుగా దొంగ నోట్ల చలామణి అయినట్లు అధికారులు గుర్తించారు. రంగంలోకి దిగిన పోలీసులు విచారణ చేపట్టారు. 417 రూ.500 నోట్లు నకిలీగా పోలీసులు తేల్చారు. కాగా ఇవే నోట్లను ఓ అభ్యర్థి సర్పంచ్ ఎన్నికల్లో ఓటర్లకు పంపిణీ చేసినట్లు తేలడంతో గ్రామస్థులు లబోదిబో మంటున్నారు. ఓటు వేసేందుకు నోటు తీసుకున్న వారిలో గుబులు మొదలైంది. స్థానిక ఎన్నికల్లో దొంగనోట్లు చలామణి కావడంతో సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.

# ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే కేంద్ర ప్రభుత్వ కుట్రలను తిప్పికొడదాం

- **సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ ప్రజాపంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్**




జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 19 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

గ్రామీణ పేదల జీవనోపాధికి కీలకమైన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ, దాని స్థానంలో 'వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవిక మిషన్' పేరిట కేంద్ర ప్రభుత్వం తీసుకువస్తున్న కొత్త బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలని సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ ప్రజాపంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉపాధి హామీ చట్టం అనేది గ్రామీణ కార్మికులకు చట్టబద్ధమైన హక్కు అని, అలాంటి హక్కును రద్దు చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ ప్రజాపంథా తీవ్రంగా ఖండిస్తోందన్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసి, దాని స్థానంలో కొత్త పథకం పేరుతో కార్మికుల హక్కులను కాలరాస్తున్నారని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువస్తున్న 'వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవిక మిషన్' బిల్లుతో ఉపాధి హామీ చట్టానికి పూర్తిగా "రాంరాం" పలికే పరిస్థితి ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటివరకు డిమాండ్ ఆధారంగా ఉపాధి కల్పించే విధానాన్ని మార్చి, అవసరాన్ని బట్టి మాత్రమే పనులు కేటాయించే విధానాన్ని ప్రవేశపెట్టడం ద్వారా ఈ పథకపు మౌలిక స్వభావాన్నే దెబ్బతీస్తున్నారని అన్నారు. మోడీ ప్రభుత్వం ఈ పథకంలో ఉన్న మహాత్మా గాంధీ పేరును తొలగించడం ద్వారా దేశానికి ద్రోహం చేస్తోందని విమర్శించారు. అలాగే ఉపాధి హామీ పథకం అమలులో కీలకమైన రాష్ట్రాల భాగస్వామ్యాన్ని కొత్త బిల్లు నామమాత్రంగా మార్చుతుందని, మరోవైపు రాష్ట్రాలపై 10 శాతం నుంచి 40 శాతం వరకు అదనపు ఆర్థిక భారం మోపుతున్నారని తెలిపారు.

ఇప్పటికే యంత్రాల వినియోగాన్ని పెంచి కూలీలకు పని అవకాశాలు తగ్గించారని, వ్యవసాయ పనుల పేరిట 60 రోజుల ఉపాధిని నిలిపివేయడం ద్వారా ఈ పథకాన్ని రైతులకు పోటీగా మారుస్తున్నారని ఆరోపించారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న 90 శాతం నిధులను 60 శాతానికి తగ్గించి రాష్ట్రాలపై వేల కోట్ల రూపాయల అదనపు భారం మోపుతోందన్నారు. మన రాష్ట్రంపై ఏటా సుమారు నాలుగు వేల కోట్ల రూపాయల అదనపు భారం పడే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. ఇప్పటికే భారీ అప్పుల్లో ఉన్న రాష్ట్రాలు ఈ అదనపు భారాన్ని ఎలా భరించగలవని ప్రశ్నించారు. మోడీ ప్రభుత్వానికి మద్దతు ఇస్తున్న పార్టీలు ఈ కొత్త ఉపాధి బిల్లును ఉపసంహరించుకునేలా కేంద్రంపై ఒత్తిడి తేవాలని డిమాండ్ చేశారు. అలాగే మన రాష్ట్రానికి చెందిన అన్ని పార్టీల పార్లమెంటు సభ్యులు పార్లమెంటులో ఈ బిల్లును తీవ్రంగా వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే కుట్రలకు వ్యతిరేకంగా ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్, సహాయ కార్యదర్శి గుజ్జుల సత్యనారాయణ రెడ్డి, పెద్దపల్లి డివిజన్ కార్యదర్శి తోకల రమేష్, అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం తెలంగాణ రాష్ట్ర నాయకులు గుమ్మడి వెంకన్న, జిల్లా కమిటీ సభ్యులు ఆడెపు శంకర్, ఈసంపల్లి రాజేందర్, గొల్లపల్లి చంద్రయ్య, కోడిపుంజుల లక్ష్మి, పుల్లూరి నాగభూషణం తదితరులు పాల్గొన్నారు

## పేదలకు ఉపాధి దూరం చేసే, రాష్ట్ర ప్రభుత్వాలపై

# భారంగా మార్చిన ర్గాంజీ బిల్లును వెంటనే రద్దు చేయాలి

- **ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించి పని దినాలను 200 వరకు పెంచాలి.లి - వై యాకయ్య సిపిఎం జిల్లా కార్యదర్శి.**




జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 19 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

గ్రామీణ పేదల జీవనోపాధికి కీలక పాత్ర పోషిస్తున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ, దాని స్థానంలో వి బి జి రామ్ జి పేరుతో తీసుకొచ్చిన బిల్లు ప్రతులను శుక్రవారం ఎన్టిపిసి మేడిపల్లి సెంటర్లో సిపిఎం పెద్దపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం పెద్దపల్లి జిల్లా కమిటీ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ వై యాకయ్య మాట్లాడుతూ, కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ఈ శీతాకాల సమావేశాల్లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ, దాని స్థానంలో వికసిత్ భారత్- గ్యారంటీ ఫర్ రోజ్ గార్ అండ్ అజీవిక మిషన్ (వీబీ జీ రామ్ జీ) బిల్లు ఏకంపక్షంగా ఆమోదించుకుంది. జాతిపిత మహాత్మా గాంధీ పేరు మీద ఉన్న ఈ పథకం పేరును మార్చడమే కాకుండా, దాన్ని మౌలిక స్వభావాన్ని మార్చి వేస్తున్నది. ఉపాధి హామీ చట్టం పేద ప్రజలకు పని కల్పించే హక్కును ప్రసాదించింది. కేంద్ర ప్రభుత్వం పని కల్పించే బాధ్యతను ఏర్పరచింది. అది చట్టం అయితే ఇది పథకం. అది ప్రజలు హక్కుగా పొందే దాన్ని కొత్త పథకం అధికారంలో ఉన్న వారి దయాదాక్షిణ్యాలపైన ఆధారపడే పరిస్థితి ఏర్పడుతుంది. అది 100% కేంద్ర ప్రభుత్వం నిధులతో నడిచేది అయితే, ఇది రాష్ట్ర ప్రభుత్వాలు 40% నిధులు కేటాయించాలని నిర్దేశిస్తుంది. పాత చట్టం ప్రకారం పేద ప్రజలు పని కల్పించే డిమాండ్ పెరిగితే, తదనుగుణంగా బడ్జెట్ కేటాయింపులు పెంచుతూ ఉండే చట్టం అది. ఈ నూతన బిల్లు ఇటు పేద ప్రజలకు పనిని దూరం చేయడమే కాకుండా రాష్ట్ర ప్రభుత్వాలకు భారంగా మారనుంది. ఏడాదిలో వంద రోజులు పని కల్పించాల్సిన ఈ చట్టంలో ఇప్పటికీ 50 రోజులు కూడా పని కల్పించలేక పోతున్నారు. ఇక నిధుల కేటాయింపే లేకపోతే ఈ ఉపాధి హామీ పథకమే ఆచరణలో ప్రజలకు ఉపాధి దొరికే పరిస్థితి ఉండకుండా పోతుంది. అందుకే సిపిఎం పార్టీ నూతనంగా తెచ్చిన ఈ బిల్లును వెంటనే రద్దు చేయాలని, ఇప్పటికే అమలులో ఉన్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టంను కొనసాగించాలని, 100 రోజుల పని దినాలను 200 రోజులకు పెంచాలని సిపిఎం డిమాండ్ చేస్తోంది. లేని పక్షంలో ఈ నూతన చట్టానికి వ్యతిరేకంగా తీవ్ర ప్రతిఘటన ఉద్యమాలు చేయాల్సి వస్తుందని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వై యాకయ్యతో పాటు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎర్రవెల్లి ముత్యం రావు, వేల్పుల కుమారస్వామి, ఎం రామాచారి, సిపిఎం నాయకులు ఎన్ బిక్షపతి, గీట్ల లక్ష్మారెడ్డి, ఎండి యాకూబ్, దండ రాఘవరెడ్డి , అక్కపాక శంకర్, తోట రవీందర్, కాదాసి మల్లేష్,%౧% లక్ష్మయ్య, పి సునీత, పి లక్ష్మణ్, లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.



# లక్ష్మీ నగర్ సమస్యలపై గళం ఎత్తిన పివి రావు

రామగిరి (పెద్దపెల్లి జిల్లా) డిసెంబర్ 19 అక్షరం న్యూస్:

రామగుండం కోల్ మైన్‌పై తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో శుక్రవారం మంథని జెఎన్టీయూహెచ్ కళాశాల క్రీడా ప్రాంగణంలో నిర్వహించిన పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ ప్రశాంతంగా ముగిసింది. పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష హాజరైన ఈ కార్యక్రమంలో లక్ష్మి నగర్ కాలనీ సమస్యలపై సీనియర్ జర్నలిస్ట్ పీవీ రావు అధికారుల ముందే ఘాటుగా గళం విప్పారు. కోల్ మైన్ కార్యకలాపాల కోసం పునరావాసంగా నిర్మించిన లద్నాపూర్ ఆర్ అండ్ ఆర్ కాలనీ (ఫేజ్%-%1) లక్ష్మి నగర్ లో మౌలిక వసతులు పూర్తిగా నిర్లక్ష్యానికి గురయ్యాయని ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అభివృద్ధి పనులు లేక మురికి కాల్వలు పొంగిపొర్లుతున్నాయని, తాగునీటి కొరత తీవ్రమైందని, చుట్టూ పెరిగిన సర్కార్ తుమ్మలతో పాములు, దోమల బెడద పెరిగి ప్రజల ఆరోగ్యం ప్రమాదంలో పడిందని స్పష్టం చేశారు. సమస్యలు ఏళ్ల తరబడి పేరుకుపోతున్నా సింగరేణి యాజమాన్యం పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఓసీపీ%-%2 విస్తరణ ప్రాజెక్ట్‌తో ఏర్పడ్డ లక్ష్మి నగర్ కాలనీని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయాల్సిన బాధ్యత సింగరేణిదేలిలి అని పీవీ రావు స్పష్టంగా డిమాండ్ చేశారు. ఇక మాటలతో కాదు.. కేవలం చర్యలతోనే న్యాయం చేయాలని తేల్చిచెప్పారు. గ్రామాల నుంచి వచ్చిన అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుని తగిన చర్యలు చేపడతామని రామగుండం%-%3 ఏరియా



జీఎం నరేంద్ర సుధాకరరావు హామీ ఇచ్చారు. లక్ష్మీ నగర్ ప్రజల తరఫున ధైర్యంగా, నిర్భయంగా సమస్యలను లేవనెత్తిన పీవీ రావు వైఖరి సభలో ప్రత్యేక చర్చనీయాంశంగా నిలిచింది.

# తల్లాడ సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు (చిన్నబ్బాయి) ఘనంగా సన్మానించిన..తల్లాడ జర్నలిస్టులు



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ డిసెంబర్/ 19 తల్లాడ (అక్షరం న్యూస్)

ఈనెల 17న జరిగిన స్థానిక ఎన్నికల్లో టిడిపి బలపరిచిన బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి పెరిక నాగేశ్వరరావు (చిన్నబ్బాయి) ఎన్నికల్లో 777 ఘనవిజయం సాధించారు. ఈ సందర్భంగా తల్లాడ జర్నలిస్టులు అక్షరం జిల్లా స్టాఫ్ రిపోర్టర్ దేవబత్తిని సీతారాములు, ప్రేమ్, కొత్తపల్లి విజయ్, గొడ్ల నరసింహారావు మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు (చిన్నబ్బాయి) ను మర్యాదపూర్వకంగా కలిశారు.

# అన్నం పరబ్రహ్మ స్వరూపం

- **టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు**



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ డిసెంబర్ 19 వైరా( అక్షరం న్యూస్)

కొత్తగూడెం :అన్నం పరబ్రహ్మ స్వరూపమని అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న అని టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు అన్నారు. కొత్తగూడెం బస్టాండ్ సెంటర్ చిల్డ్రన్స్ పార్క్ వద్ద అన్నపూర్ణ సేవా ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పదని, అన్నం పరబ్రహ్మ స్వరూపమన్నారు. గత 2 సంవత్సరాలనుండి ప్రతి అమావాస్య, పౌర్ణమి రోజు నాడు అన్నపూర్ణ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు.. ఈ కార్యక్రమంలో తాటిపల్లి.శంకర్ బాబు, కొదుమూరి శ్రీనివాస్, కంభంపాటి రమేష్, గునపాటి.ఆనంద్, జీవీ, సంకా. శ్రీనివాసరావు, అయిత.ప్రకాశ్, శ్రీనివాస్,అత్తులూరి. ఉమ, వీరభద్రం, దారా. రమేష్, సత్యనారాయణ,సాంబశివరావు, కనకేశ్వరావు, రోజా, రాము, ఆనంద్,సాగర్,మహేష్,హరి,సురేష్,శ్రీనివాస్, నాగేశ్వరావు మరియు పురప్రముఖులు పాల్గొన్నారు.

# తల్లాడ సర్పంచ్ గా గెలిచిన పెరిక.నాగేశ్వర రావు(చిన్నబ్బాయి) ని ఘనంగా సన్మానించిన.. మాజీ వైరా వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ధూపాటి భద్రరాజు



ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ తల్లాడ/డిసెంబర్19(అక్షరం న్యూస్)

తల్లాడ లో టీడీపి మండల నాయకులు మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ ధూపాటి భద్రరాజు గారి నివాసం లో మేజర్ గ్రామ పంచాయితీ సర్పంచ్ గా గెలిచిన పెరిక.నాగేశ్వర రావు (చిన్నబ్బాయి) ని తల్లాడ 2 వ వార్డు (రాజుల బజార్) వాళ్ళు సర్పంచ్ గా గెలిచిన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపి, ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మందపాటి. వెంకట్రాజు,కృష్ణంరాజు, ఉండి.

కోటి సూర్యం రాజు, పెరిక. కిట్టు, కొమ్మినేని. సత్యనారాయణ, గుండ్ల.వేంకటి, ఇజ్జగని. గోవిందరావు, బొడ్డు. నరసింహా రావు, ఉండి. శ్రీనివాస రాజు, తదితరులు పాల్గోన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నూతన సర్పంచ్ ల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే






మహబూబాబాద్ /కేసముద్రం /డిసెంబర్ 19/అక్షరం న్యూస్ :-

కేసముద్రం మండల పరిధిలో ఎంకె ఫంక్షన్ హాల్ నందు కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నూతన సర్పంచుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా హాజరై ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరుపున పోటీ చేసి గెలుపొందిన సర్పంచులకు,ఉపసర్పంచ్లకు, వార్డు సభ్యులకు శుభాకాంక్షలు తెలిపిన మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్యా మురళి నాయక్,కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి. అనంతరం నూతనంగా ఎన్నికైన సర్పంచులను,ఉప్పుసర్పంచులను శాల్వతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్ రావుల మురళి, పిసిసి మెంబర్ దశ్రు నాయక్,డిసిసి ఉపాధ్యక్షుడు అంబటి మహేందర్ రెడ్డి,మాజీ పిఎసిఎస్ చైర్మన్ బండారు వెంకన్న,బండారు దయాకర్,మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ చిదురాల వసంతరావు, ఓలం రమేష్, ఎండీ ఆయుబ్ ఖాన్,చింతకుంట్ల యాదగిరి, కాకి విజయ, నారాయణ రెడ్డి,వీరన్న మాజీ ఎంపీపీ మల్సూర్ నాయక్,కాంగ్రెస్ నాయకులు పోలేపాక నాగరాజు,దామరకొండ ప్రవీణ్,యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు సురేష్ నాయక్, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు అల్లం గణేష్ యాదవ్,మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు రఫీ ఖాన్,తోట వెంకన్న,సర్పంచులు, ఉపసర్పంచ్లు,వార్డు సభ్యులు,గ్రామ పార్టీ అధ్యక్షులు,మాజీ ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు,మహిళా కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



### చిన్న రైతుకు ఒకేసారి పెద్ద రైతుకు రెండు

## మూడు దఫాలుగా యూరియా ఇవ్వబడును వ్యవసాయ అధికారి





ఓదెల / పెద్దపల్లి డిసెంబర్ 19(అక్షరం న్యూస్)

మండలంలోని ఎరువుల దుకాణంలో యూరియా మొబైల్ యాప్ ద్వారా ఎలా బుక్ చేసుకోవాలో అవగాహన కార్యక్రమం నిర్వహించిన వ్యవసాయ శాఖ

మండలం లో నీ వివిధ ఎరువుల దుకాణాల్లో " యూరియా బుకింగ్ మొబైల్ యాప్ వినియోగం" పై రైతులకు అవగాహన కల్పించి ప్రయోగాత్మకంగా రైతుల ద్వారా యూరియా బస్తాలు బుకింగ్ చేసినట్లు మండల వ్యవసాయ అధికారి బిర్రు భాస్కర్ ఒక ప్రకటన లో తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూయాసంగి సీజన్ లో రైతులకు యూరియా పంపిణీ లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేయడానికి వ్యవసాయ శాఖా ప్రత్యేకమైన యూరియా బుకింగ్ మొబైల్ యాప్ ఏర్పాటు చేసిందని తెలిపారు. రైతులు ఈ యాప్ ద్వారా యూరియా బస్తాలు ఇంటి నుండి బుక్ చేసుకోవచ్చు అన్నారు. రైతు భూ విస్తీర్ణం, సాగు చేసే పంటల ఆధారంగ యూరియా బస్తాలు కేటాయించబడతాయి అన్నారు. చిన్న రైతుల కి ఒకే దఫా లో , పెద్ద రైతులకు రెండు , మూడు దఫాల్లో ఇవ్వడం జరుగుతుంది అన్నారు. మరింత సమాచారం కొరకు వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించాలి అని అన్నారు

## ప్రశాంతంగా ముగిసిన పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ






రామగిరి (పెద్దపెల్లి జిల్లా) డిసెంబర్ 19 అక్షరం న్యూస్:

రామగుండం కోల్ మైన్ పై తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో శుక్రవారం పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం జెఎన్టిహెచ్ (మంథని) కళాశాల క్రీడా ప్రాంగణం నందు నిర్వహించడం జరిగింది. ఈ కార్యమానికి ముఖ్య అతిథిగా పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి అధికారి భిక్షపతి అధ్యక్షత వహించారు. మంథని ఆర్.డి.ఓ సురేశ్ పాల్గొన్నారు. ప్రారంభంలో ప్రాజెక్ట్ వివరాలను రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు తెలియజేశారు. వివిధ గ్రామాల ప్రజా ప్రతినిధులు, ప్రజలు, ఎన్.జి.ఓ.లు, పర్యావరణ ప్రేమికులు తెలిపిన అభిప్రాయాలను జిల్లా కలెక్టర్ కి విన్నవించుకోవడం జరిగింది. చివరిగా రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు మాట్లాడుతూ వివిధ గ్రామాల నుండి వచ్చిన ప్రతిపాదనలకు తగిన చర్యలను చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం విజయవంతం కావడానికి సహాయ, సహకారాలు అందించిన రాష్ట్ర ఐటి శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు కి, జిల్లా కలెక్టర్ కి, పోలీస్ శాఖ వారికి, రెవెన్యూ శాఖ వారికి, సమీప గ్రామాల సర్పంచ్ లకు, ప్రజా ప్రతినిధులకు, కార్మిక సంఘాల నాయకులకు, పరిసర ప్రాంతాల ప్రజలకు, ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకరించిన అందరికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు, రామగుండం - 1 ఏరియా జనరల్ మేనేజర్ డి.లలిత్ కుమార్, రామగుండం-2 ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య, ఎన్విరాన్మెంట్ జనరల్ మేనేజర్ బి.సైదులు, గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు వాసిరెడ్డి సీతారామయ్య, బి.జనక్ ప్రసాద్, పర్యావరణ అధికారి రాజారెడ్డి, తోపాటు ఇతర కార్పోరేట్ పర్యావరణ అధికారులు, అధికారులు, సమీప గ్రామాల సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్మిక సంఘాల నాయకులు, పరిసర గ్రామాల ప్రజలు, పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే ను కలిసిన మిర్జంపేట సర్పంచ్

కాల్వ శ్రీరాంపూర్/ పెద్దపల్లి జిల్లా/ డిసెంబర్ 19/ అక్షరం న్యూస్:మొదటి విడత ఎలక్షన్ లో భాగంగా శ్రీరాంపూర్ మండలం మీర్జంపేట గ్రామ సర్పంచ్ పోశాల శైలజ, గ్రామపంచాయతీ పాలకవర్గం ఎమ్మెల్యే విజయ రమణారావు నివాసంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, విజయ రమణారావును సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డ్ నెంబర్లు బండ మల్లారెడ్డి, పుల్లూరి అన్విత వారితోపాటు పోచాల సదానందం గౌడ్, పుల్లూరు సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ ఎలక్షన్లలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం

- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు షేక్ చాంద్ పాషా



శేరిలింగంపల్లి డిసెంబర్ 19 తెలంగాణ రాష్ట్రంలో జరిగిన సర్పంచ్ ఎలక్షన్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించిందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నేపథ్యంలో వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ ఎన్నికల్లో ప్రజలు ప్రజా పాలన పక్షాన నిలిచారని చాంద్ పాషా పేర్కొన్నారు. వచ్చే జెడ్పిటిసి, ఎంపిటిసి, జిహెచ్ఎంసి ఎన్నికలలో కూడా కాంగ్రెస్ పార్టీ భారీ విజయంతో విజయ సాధించడం ఖాయమని శేర్లింగంపల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు షేక్ చాంద్ పాషా.

## సీనియర్ పాత్రికేయులు అంతోటి రాము ను పరామర్శించిన... బీజేపీ జిల్లా నాయకులు గుండా ఉపేందర్ రెడ్డి



ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ డిసెంబర్ 19 (అక్షరం న్యూస్)

మూడు రోజుల క్రితం హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో కాలుకు సంబంధించి శస్త్ర చికిత్స విజయవంతం గా పూర్తి చేసుకొని , కూసుమంచి మండల కేంద్రంలో తమ ఇంటి వద్ద విశ్రాంతి తీసుకొంటున్న వెలుగు దినపత్రిక విలేఖరి అంతోటి రాము ను పరామర్శించి, వారు త్వరగా కోలుకుని యధావిధిగా తన వృత్తిలో చురుకుగా పాల్గొనాలని ఆకాంక్షించడం జరిగినది. అదే విధంగా ఇటీవల 8 వ వార్డు యందు ఘన విజయాన్ని సొంతం చేసుకున్న క్రమంలో ఎన్నికల సంబధిత విషయాలు మరియు వార్డు సంబధిత సమస్యలు, కూసుమంచి పట్టణం సమస్యలు ప్రస్తావించడం, వాటి పరిష్కారం మార్గాలను చర్చించుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో యువ నాయకులు దామళ్ల కోటి, అడపా శివ, మహమ్మద్ తాహిర్ హుస్సేన్, మండల బీజేపీ నాయకులు పొన్నం ఉపేందర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ కలిసిన తాటిపూడి సర్పంచ్ అశ్విని..




ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ డిసెంబర్ 19 వైరా ( అక్షరం న్యూస్)

వైరా మండలం తాటిపూడి గ్రామ సర్పంచ్ జవ్వాజి అశ్విని నాగరాజు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ను వైరా లో ఆయన నివాసము నందు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు సత్యనారాయణ నూతన సర్పంచ్ జవ్వాజి అశ్విని నాగరాజు దంపతులను సన్మానించారు అనంతరం మాట్లాడుతూ గ్రామ పంచాయతీ అభివృద్ధి

ామంలోని సమస్యలను నివేదిక రూపంలో తయారుచేసి స్థానిక శాసనసభ్యులు రొందాస్ నాయకులు అందించలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు,డాక్టర్ కాపా మురళీకృష్ణ, రంగా జనార్ధన్, కే నరసింహారావు ,జేవిఅర్ దుగ్గిదేవర శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# మరోసారి అవకాశం కల్పించిన లక్ష్యంపురం

- గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు..
- మాజీ సర్పంచ్ ఓబుల సీతారాం రెడ్డి
- గ్రామ అభివృద్ధి ధ్యేయంగా చేస్తా..



- లక్ష్యం పురం సర్పంచ్ ఇనపనూరి అచ్చమ్మ

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ డిసెంబర్/ 19/ తల్లాడ (అక్షరం న్యూస్)



మరోసారి అవకాశం కలిగించిన గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు. మాజీ సర్పంచ్ ఓబుల సీతారాం రెడ్డి తెలిపారు. మూడో విడత జరిగిన స్థానిక ఎన్నికల్లో లక్ష్యంపురం కాంగ్రెస్ పార్టీ గ్రామ సర్పంచిగా ఇనపనూరి అచ్చమ్మ ను గ్రామ సర్పంచిగా గెలిపించిన గ్రామ ప్రజలకు మాజీ సర్పంచ్ ఓబుల సీతారాం రెడ్డి, సర్పంచ్ వారు కృతజ్ఞతలు తెలియజేశారు.వార్డు సభ్యులను సర్పంచులు అత్యధిక మెజార్టీతో గెలిపించి గ్రామ అభివృద్ధికి సహకరించిన గ్రామ ప్రజలకు స్థానిక నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు ధన్యవాదాలు తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ సహకారంతో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి వారి సహకారంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు నిధులు తీసుకొచ్చి గ్రామ అభివృద్ధి చేస్తానని ఆదర్శ గ్రామపంచాయతీగా చేసేందుకు హోరనాశలు కృషి చేస్తానని మాజీ సర్పంచ్ ఓబుల సీతారాంరెడ్డి తెలియజేశారు.



## బీఆర్ఎస్ సర్పంచ్ లను సన్మానించిన

# మాజి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య...

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ తల్లాడ/డిసెంబర్ 19 తల్లాడ (అక్షరం న్యూస్ )

తల్లాడ నారాయణపురం బి ఆర్ యస్ పార్టీ మండల అధ్యక్షులు రెడ్డెం వీర మోహన్ రెడ్డి నివాసంలో ఏర్పాటుచేసిన నూతన సర్పంచులు, ఉపసర్పంచులు,



వార్డు మెంబర్లు సన్మాన కార్యక్రమంలో సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సండ్ర మాట్లాడుతూ ప్రజా



వ్యతిరేక పాలన తో విర్రవీగుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి గట్టి గుణపాఠం చెప్పేందుకు బిఆర్ఎస్ పార్టీకి మద్దతు తెలుపుతూ సర్పంచ్ ఎన్నికల్లో అపూర్వ విజయాన్ని అందించిన సత్తుపల్లి నియోజకవర్గ గ్రామీణ ప్రజలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచులు, వార్డు సభ్యులు తమ గ్రామాల సమగ్ర అభివృద్ధి కోసం ప్రజలకు ఇచ్చిన మాటకు



కట్టుబడి నిబద్ధతతో పనిచేయాలి అధికార పార్టీ నుంచి ఎలాంటి వేధింపులు ఎదురైనా మీకు అండగా నిలిచి పోరాడేందుకు నేను సిద్ధంగా ఉన్నాను, సర్పంచ్ ఎన్నికలతోనే కాంగ్రెస్ పార్టీ పతనం ప్రారంభమైంది



రానున్న జడ్పిటిసి ఎంపిటిసి మున్సిపాలిటీ ఎన్నికల్లో ప్రజా వ్యతిరేక కాంగ్రెస్ పార్టీకి తప్పక ఓటమి ఎదురుకానుంది. బిఆర్ఎస్ పార్టీకి అఖండ విజయాన్ని అందించిన ప్రతి గ్రామీణ ఓటరుకు ధన్యవాదాలు ప్రజలు మా పై పెట్టిన నమ్మకానికి తగ్గినట్టే మా బి ఆర్ఎస్ పార్టీ సర్పంచుల పనితీరు ఉంటుంది.ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు



పెరిక. నాగేశ్వర రావు,(చిన్నబ్బాయి),గొడ్ల. ప్రభాకర్, కోసూరి. ధనలక్ష్మి, కోదూరు. ఉమాదేవి, నల్లగొర్ల. రాధ, వనిగండ్ల. మాధవ రావు, మాజీ ఎంపీపీ దొడ్డ.శ్రీనివాసరావు,బి ఆర్ యస్ పార్టీ మండల అధ్యక్షుడు



రెడ్డి మోహన్ రెడ్డి, టిడిపి మండల నాయకులు ధూపాటి భద్రరాజు,టిడిపి మండల అధ్యక్షుడు సరికొండ శ్రీనివాసరాజు, నాయకులు కేతినేని చలపతిరావు, దగ్గుల శ్రీనివాస్ రెడ్డి, గరిడేపల్లి వెంకటేశ్వర్లు, కొమ్మినేని



సత్యనారాయణ, మొక్క కృష్ణార్జున్, కర్నాటి లక్ష్మారెడ్డి, ముఖర దోనేష్, వేమిరెడ్డి చిన్న కృష్ణారెడ్డి, పెరిక. శ్రీలేఖ, గుంటుపల్లి కుమారి, ఎనీక వెంకట్ లక్ష్మి, షేక్ .కమల్,సంగాసాని. శ్రీను, శీలం.శ్రీనివాస రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# ముస్లిం సోదరులకు ప్రత్యక ధన్యవాదములు తెలిపిన సర్పంచ్

మద్నూర్ / డిసెంబర్ 19 (అక్షరం న్యూస్ - కామారెడ్డి )

మద్నూర్ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ ఉష సంతోష్ మేస్త్రి ముస్లిం సోదరులకు ప్రత్యక ధన్యవాదములు తెలిపారు. శుక్రవారం రోజున జుమ్మా నమాజ్ చేసిన తరువాత మస్జీద్ కు వచ్చిన సర్పంచ్ మరియు పార్టీ మండల అధ్యక్షుడు ధరస్వార్ సాయిలు, మాజీ ఎంపీటీసీలు ప్రజ్ఞకుమార్, కుషాల్, సంగయప్ప అందరిని కలువడం జరిగింది. సర్పంచ్ ఎన్నికల్లో పూర్తి స్థాయిగా అండగా ఉండి కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థిని ఉష సంతోష్ మేస్త్రి విజయానికి అండగా ఉండి ఓట్ల రూపంలో మద్దతు పలకడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. నూతన సర్పంచ్ మాట్లాడుతూ మైనారిటీ అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం, జుక్కల్ ఎమ్మెల్యే కాంతారావు సహకారం తో మైనారిటీలకు సంక్షేమ పథకాలలో ప్రాధాన్యం కల్పించి కాంగ్రెస్ పార్టీ ద్వారా వారికి సేవాలు అందించడం జరుగుతుందని తెలిపారు. మైనారిటీ నాయకులు, యువకులు నూతన సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ నాయకులకు సౌలే మియా, జావీద్ పటేల్ శాలువా, పుష్పగుచ్చం అందించి వారికి



గౌరవం తో సన్మానం చేశారు. రెండవ వాడ నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని వార్డు మెంబర్ కు ఈ వాడ నుండి భారీ ఓట్లతో గెలపొందటం జరిగింది.మస్జీద్ వద్దా కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రతి ఒక్కరికి కలిసి అందరం కలిసి మేజర్ గ్రామ పంచాయతీ అభివృద్ధి లో భాగస్వామ్యం అవ్వుదామని తెలిపారు. గ్రామ అభివృద్ధియే లక్ష్యం, పరిశుభ్రత, పచ్చదనం, మౌలిక వసతులు, సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. గ్రామస్థులకు, కాలనీలలో యే సమస్యలు వచ్చిన గ్రామ పంచాయతికి వచ్చి సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు.

## ఎంపీటీసీ,జెడ్పిటిసి ఎన్నికల్లో బీసీలకు42 శాతం రిజర్వేషన్ కల్పించాలి

- మున్సిపాలిటీ ఎన్నికలలో బీసీలకు 42శాతం.. హుజురాబాద్ బీసీ జేసీ డిమాండ్.



కరీంనగర్/హుజురాబాద్/డిసెంబర్ 19/అక్షరం న్యూస్:

హుజురాబాద్ పట్టణంలోని సైదాపూర్ రోడ్డు లో గల స్థానిక ఈటల కాంప్లెక్స్ లో శుక్రవారం రోజున హుజురాబాద్ బీసీ జేఏసీ అధ్యక్షులు సందేల వెంకన్న ఆధ్వర్యంలో స్థానికఎన్నికలలో బీసీలకు రిజర్వేషన్ల గురించి సమావేశము నిర్వహించారు. ఈ సమావేశంలో బీసీ జేఏసీ గౌరవ అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్ మాట్లాడుతూ..ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్పంచ్ఎన్నికలకు ముందు హామీ ఇచ్చిన ప్రకారము పార్లమెంటులో బీసీ రిజర్వేషన్ బిల్లును ఆమోదింప చేసుకొని 9వ షెడ్యూల్ లో పొందుపరచి బీసీ బిల్లును అమలు చేసిన తర్వాతనే ఎంపీటీసీ,జెడ్పిటిసి మున్సిపల్ ఎన్నికలు నిర్వహించాలని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన బీసీలు తమ జనాభా దామాషా ప్రకారం స్థానిక సంస్థలలో చట్టసభలలో రిజర్వేషన్లు పొందవలసిన అవసరాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించాలని పేర్కొన్నారు. బీసీలకు స్థానిక సంస్థలలో 42శాతం రిజర్వేషన్ అమలు చేసే వరకు రాష్ట్ర శాఖ ఆదేశానుసారము తాము తమ పోరాటాన్ని ఉధృతం చేస్తామన్నారు. సమావేశంలో బీసీ జేఏసీ ప్రధాన కార్యదర్శి చిలుక మారి శ్రీనివాస్, ఇప్పకాయల సాగర్, ఆలేటి రవీందర్, సబ్బని రాజేందర్, ఆకుల సదానందం, ఉప్పు శ్రీనివాస్, దాసరి మల్లేశం, పరాంకుశం, సనత్ కుమార్, మాము నూరి ప్రవీణ్, కొండపర్తి సాయి, ఏ సదానందం, గరవేణ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచులను అభినందించిన మండల నాయకులు



మద్నూర్ / డిసెంబర్ 19 (అక్షరం న్యూస్ -కామారెడ్డి )

డోంగ్లీ మండలం లోని కాంగ్రెస్ పార్టీ బలపర్చిన సర్పంచులను కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా సన్మానం చేశారు. శుక్రవారం రోజున డోంగ్లీ కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షుడు గజానంద్ దేశాయి, సీనియర్ నాయకుడు అడ్వకేట్ రాజు పటేల్ నూతన కాంగ్రెస్ పార్టీ సర్పంచులను శాలువా, పుష్పగుచ్చం, తీపి పదార్థాలు తినిపించి అభినందించడం జరిగింది. అలాగే కామారెడ్డి జిల్లా నూతన డిసీసీ అధ్యక్షుడు ఏలే మల్లికార్జున్ పుట్టిన రోజు సందర్భంగా కేక్ కట్ చేసి పార్టీ కార్యాలయం లో సంబురాలు నిర్వహించడం జరిగింది. నూతన సర్పంచులు బాధ్యత తో గ్రామ అభివృద్ధి కోసం, ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించలని కోరారు. ఎమ్మెల్యే కాంతారావు సహకారం తో నూతన డోంగ్లీ మండలం ఆదర్శ మండలంగా తీర్చిదిద్దుకుందాం అనీ తెలిపారు.

## 5వ వార్డ్ అభ్యర్థి గా విజయం సాధించిన గుంటుపల్లి కుమారి రవి..



ఖమ్మం /స్టాప్ రిపోర్టర్ డిసెంబర్ 19/ తల్లాడ (అక్షరం న్యూస్)

తల్లాడ గ్రామపంచాయతి ఎన్నికల్లో బిఆర్ఎస్ బలపరిచిన టీడీపీ అభ్యర్థి గుంటుపల్లి కుమారి రవి విజయకేతనం ఎగురవేశారు. బుధవారం జరిగిన ఓట్ల లెక్కింపులో తన సమీప అభ్యర్థి పై 95 ఓట్ల మెజార్టీ తో ఘనవిజయం సాధించారు. గుంటుపల్లి కుమారి గెలుపుతో టీడీపీ, బిఆర్ఎస్ శ్రేణులు గ్రామం లో టపాసులు కాల్చి, స్వీట్స్ పంపిణి చేసి భారీ సంబురాలు జరుపుకున్నారు. 5వ వార్డ్ గెలుపుకై సహకరించిన గ్రామ ప్రజలకు, పెద్దలకు, కార్యకర్తలకు, మహిళలకు, యువతకు, బందు మిత్రులకు, శ్రేయోభిలాషులకు, ఈ ఘన విజయానికి కారణమైన పార్టీ తరఫున అహర్నిశలు శ్రమించి సహకరించిన మరియు ఒక్క ఫోన్ కాల్ తో దూర ప్రాంతాలనుండి వొచ్చి ఓటు వేసి 5వ వార్డ్ గెలుపుకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరు పేరున హృదయపూర్వక గుంటుపల్లి కుమారి రవి కృతజ్ఞతలు తెలియజేశారు.

# అప్రమత్తతో సైబర్ నేరాలకు ఫుల్ స్టాప్ పెట్టాలి....

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- ఫోన్ నెంబర్, వ్యక్తిగత వివరాలు బయట ఇవ్వవద్దు..
- సైబర్ మోసాల పట్ల విస్తృత ప్రచారం కల్పించాలి..
- సైబర్ క్రైమ్ నియంత్రణపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్..



ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ డిసెంబర్19 (అక్షరం న్యూస్)
సాంకేతికత అభివృద్ధి చెందుతున్న నేటి రోజుల్లో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉంటూ సైబర్ నేరాలకు ఫుల్ స్టాప్ పెట్టాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. సైబర్ క్రైమ్ సెల్ ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టరేట్ నందు అధికారులు, సిబ్బందికి సైబర్ క్రైమ్ నియంత్రణపై జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ప్రత్యేక అవగాహన కల్పించారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ సైబర్ క్రైమ్ జరగకుండా ఉండేందుకు సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని అన్నారు. పెరుగుతున్న సాంకేతికతతో నేరాల ప్రవృత్తి మారుతున్నదని, ప్రతి ఒక్కరికి సాంకేతికత అందుబాటులోకి రావడం వల్ల కొంత మంది వాటిని దుర్వినియోగం చేస్తున్నారని కలెక్టర్ తెలిపారు. ఫోన్ వాడకంలో మనం అప్రమత్తంగా ఉండాలని,



బహుమతులు గెలిచారు, రుణం మంజూరైందని, డిస్కౌంట్, వ్యాపారాల రిటర్న్, ప్లాట్ ల విక్రయం మొదలగు వైవిధ్యమైన కారణాలతో పంపే ఎటువంటి లింక్ లను క్లిక్ చేయవద్దని కలెక్టర్ సూచించారు. బ్యాంకు నుంచి ఫోన్ చేస్తున్నామంటూ కాల్ చేసే మోసగాళ్లకు ఎట్టి



పరిస్థితుల్లో వ్యక్తిగత వివరాలు, ఓటిపి తెలియజేయరాదని అన్నారు. సైబర్ నేరాలలో అధికంగా బాగా చదువు కున్నవారు చిక్కుకుంటున్నారని, ఆన్ లైన్ గేమింగ్ లో చాలా మంది డబ్బులు పెట్టి మోసపోతున్నారని కలెక్టర్ తెలిపారు. షాపింగ్ చేసే సమయంలో మన ఫోన్ నెంబర్, ఆధార్ నెంబర్, వ్యక్తిగత సమాచారం ఎట్టి పరిస్థితుల్లో ఇవ్వవద్దని కలెక్టర్ సూచించారు. మనం ఫోన్ బ్యాంకు లాగా మారి పోయిందని, నేటి సమాజంలో అధికంగా బ్యాంకుకు వెళ్లే అవసరం ఉండటం లేదని, ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన వివరాలు ఫోన్ లో ఉన్నప్పుడు మనం అప్రమత్తంగా ఉండాలని, అనవసరంగా ఫోన్ వివరాలు ఇవ్వవద్దని అన్నారు. మనం ఫోన్ లో ముఖ్యమైన పాస్ వర్డ్ లను రెగ్యులర్ గా మారుస్తూ ఉండాలని అన్నారు. ఫోన్ లో సులువైన పాస్ వర్డ్ పెట్టుకోవద్దని అన్నారు. మనం ఇతరులకు ఫోన్ ఇవ్వవద్దని, ఇంట్లో పిల్లలకు ఇచ్చే సమయంలో మన పర్యవేక్షణ ఉండాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ



ఉద్యోగులు తమ కుటుంబ సభ్యులకు, స్నేహితులకు, చుట్టుపక్కల ప్రజలకు సైబర్ నేరాల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం ఉద్యోగులతో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సైబర్ క్రైమ్ నియంత్రణకు సంబంధించి ప్రతిజ్ఞ చేయించారు. ఈ సమావేశంలో సైబర్ క్రైమ్ అడిషనల్ ఎస్పీ జి. బిక్షం రెడ్డి, డి ఎస్.పి సి.హెచ్. ఆర్.వి. ఫణీందర్, సిఐ కే. నరేష్, డి.ఆర్.ఓ. ఏ. పద్మశ్రీ, జిల్లా అధికారులు, కలెక్టరేట్ లోని వివిధ శాఖల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## యూరియా ఆన్ లైన్ బుకింగ్ పై
# రైతులకు వ్యవసాయ అధికారుల అవగాహన....

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ డిసెంబర్ 19 వైరా (అక్షరం న్యూస్)
వైరా. రైతులు ఇక పై తమకు కావలసిన యూరియా ను యాప్ ద్వారానే బుక్ చేసుకోవాలని జిల్లా వ్యవసాయాధికారి ధనుసరి పుల్లయ్య స్పష్టం చేశారు. శుక్రవారం వైరా మున్సిపాలిటీ పరిధిలోని సోమవరం,
వైరా రూరల్ మండలం నారపనేనిపల్లి గ్రామాలలో యాప్ వినియోగం పై రైతులకు అవగాహన కల్పించారు .



రైతులందరూ ఫోన్ లో ఫెర్టిలైజర్ యాప్ ను డౌన్లోడ్ చేసుకుని రైతు యొక్క ఫోన్ నెంబర్ ద్వారా యూరియా చేసుకోవాలని,బుక్ చేసిన 24 గంటల్లో యూరియా తీసుకోవాలని అలా తీసుకోనియెడల మరలా బుక్ చేసుకోవాల్సి వస్తుందని డిఏ ఓ పుల్లయ్య వివరించారు.
దీనిలో పట్టాదారు లు,కౌలు రైతులు, రోఫర్ పట్టాదారు లు,నాన్ డిజిటల్లీ సైన్డ్ పట్టాదారు లు ఎవరైనా యాప్



ద్వారా యూరియా బుక్ చేసుకోవచ్చని తెలిపారు. యాప్ తెలుగు, ఇంగ్లీషు భాషల్లో మీ ఇష్టం వచ్చిన దానిని ఎంచుకుని బుక్ చేయవచ్చని అన్నారు. జిల్లాలో ఏ రిటైల్



షాపు లో అయినా యూరియా బుక్ చేయవచ్చని,క్యూలైన్లో నిలబడే అవసరం లేకుండా ఇంటి వద్ద నుండే యూరియా బుక్ చేసుకునే విధంగా యాప్ ఉన్నట్లు తెలిపారు. కార్యక్రమం లో వైరా మండల వ్యవసాయాధికారి మయాన్కమంజూఖాన్,ఏ ఈ ఓలు కీర్తి,మేడా రాజేష్, సోమవరం గ్రామ రైతులు కొల్లి శ్రీనివాసరావు, చింతనిప్పు



మురళీధర్, మేడిశెట్టి కృష్ణ,కొల్లి నరసింహారావు,నారపనేనిపల్లి రైతులు గారపాటి గోపాలరావు,గాలి శ్రీనివాసరావు,బొల్లినేని వెంకటేశ్వరరావు, మాడపాటి చంద్రశేఖర్,శీలం లక్ష్మారెడ్డి, శీలం రామ కృష్ణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## రైతులకు యూరియా బుకింగ్ యాప్ మీద
# అవగాహనకల్పించిన..వ్యవసాయ శాఖ అధికారి ఎండి తాజుద్దీన్

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ డిసెంబర్ 19 తల్లాడ (అక్షరం న్యూస్)
తల్లాడ మండల పరిధిలోని నూతనకల్ సొసైటీ తల్లాడ రైతువేదిక నందు మండల వ్యవసాయ అధికారి తాజుద్దీన్రైతులకు యూరియా బుకింగ్ యాప్ మీద అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏఓ తాజుద్దీన్ మాట్లాడుతూరైతులు మొబైల్ నంబర్ను ఉపయోగించి రైతు/పౌరులు) యూరియా బుకింగ్ అప్లికేషన్లో సులభంగా లాగిన్ అవ్వవచ్చు. జిల్లాలోని రిటైలర్ల వారీగా అందుబాటులో ఉన్న యూరియా బ్యాగుల ప్రస్తుత స్టాకుఎవరైనా తనిఖీ చేయవచ్చు. యూరియా ఎకింగ్ను పూర్తి చేయడానికి పట్టా భూ యజమానులు, ఆర్ ఓ ఎఫ్ ఆర్ పట్టాదారులు, నాన్-పట్టా/ ఎన్ డిఎస్ రైతులు మరియు కౌలుదారులు మాత్రమే అర్హులు. మీ గుర్తింపును నిర్ధారించడానికి మరియు బుకింగ్ను సురక్షితం చేయడానికి, మీ పిపిబి (పట్టా పాస్ బుక్) తో లింక్ చేయబడిన మొబైల్ నంబర్కు ఒక వన్-టైమ్ పాస్వర్డ్ (ఓటిపి) పంపబడుతుందని తెలిపారు. రిటైలర్లు నివేదించిన రియల్ టైమ్ స్టాక్ లభ్యత ఆధారంగా రైతులు యూరియా బ్యాగులను బుక్ చేసుకోవచ్చు. మీ బుకింగ్ విజయవంతంగా పూర్తయినతర్వాత, మీ రిఫరెన్స్ కోసం ఒక ప్రత్యేకమైన బుకింగ్ ఐడి రూపొందించబడుతుంది. మీ భూమిలో నమోదు






చేయబడిన సాగు విస్తీర్ణం ఆధారంగా బుక్ చేసుకోవడానికి అందుబాటులో ఉన్న యూరియా బ్యాగుల సంఖ్య స్వయంచాలకంగా నిర్ణయించబడుతుంది. పంపిణీని సమర్థవంతంగా నిర్వహించడానికి, మీ సాగు విస్తీర్ణం ప్రకారం బుకింగ్లు నిర్దిష్ట విరామాలలో బహుళ విడతలుగా (స్ప్లిట్స్) విభజించబడ్డాయి. జిల్లాలోని ఏదైనా అధీకృత రిటైలర్ లేదా సొసైటీ (ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం) నుండి బుక్ చేసుకున్న యూరియాను కొనుగోలు చేసే సౌలభ్యం మీకు ఉంది. మీరు మీ మొత్తం బుకింగ్ పరిమాణాన్ని వివిధ రిటైలర్ల నుండి పొందవచ్చు (ఉదాహరణకు, 1 ఎకరానికి 3 బ్యాగులు కేటాయించినట్లయితే, మీరు మూడు వేర్వేరు రిటైలర్ల నుండి 3 బ్యాగులు కొనుగోలు చేయవచ్చు)దయచేసి గమనించండి, సాగు ట్యాబ్లో భూమి విస్తీర్ణం నమోదు చేసిన తర్వాత దానిని మార్చడానికి వీలు లేదు. బుకింగ్ కేవలం 24 గంటలు మాత్రమే యాక్టివ్గా ఉంటుంది. ఆ తర్వాత, ఉపయోగించకపోతే స్టాక్ను తిరిగి సిస్టమ్ లోకి విడుదల చేయడానికి బుకింగ్ ఆటోమేటిక్గా గడువు ముగుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలుహసీనా, త్రివేణి , కైసర్ బి,మరియునవ్య మరియు రైతులు పాల్గొన్నారు.



## ప్రజల మనసు గెలుచుకున్న వారే నాయకులు..

- శ్రీ బాలాజీ ఎస్టేట్ అధినేత- రవి
- ఘనంగా శ్రీ బాలాజీ ఎస్టేట్
- అధినేత వత్సవాయి రవిని సన్మానించిన..
- పందిళ్ళపల్లి సర్పంచ్ దంపతులు



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ డిసెంబర్/19వైరా (అక్షరం న్యూస్)
ప్రజల మనసు గెలుచుకున్న వారే నిజమైన నాయకులని శ్రీ బాలాజీ ఎస్టేట్ అధినేత వత్సవాయి రవి పేర్కొన్నారు. ఈనెల 11న జరిగిన తొలిదశ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పందిళ్ళపల్లి సర్పంచ్ గా శ్రీమతి వత్సవాయి పద్మ జానకిరాములు గెలుపొందిన విషయం విధితమే. ఈ సందర్భంగా వత్సవాయి రవి శుభాకాంక్షలు తెలియజేస్తూ ఎంతో ప్రతిష్టాత్మకంగా జరిగిన పందిళ్లపల్లి గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ గా గెలవడం అభినందనీయమన్నారు. గ్రామ అభివృద్ధికి కట్టుబడి పని చేయాలని తెలియజేశారు. అనంతరం పుష్పగుచ్ఛం అందజేసి దిశాల్వాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా సీనియర్ నాయకులు వత్సవాయి జానకిరాములు, పందిళ్ళపల్లి సిపిఎం శాఖ కార్యదర్శి లింగం కోటేశ్వరరావు, నాయకులు కొల్లి నారాయణ,బండ్ల రామయ్య, అలవాల అంజయ్య, ఏసు వెంకటేశ్వర్లు, మండే రవి, ఏసు బాబు, అలవాల నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## తాటిపూడి సర్పంచ్ జువాజీ అశ్విని నాగరాజు దంపతులను సన్మానించిన..టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ డిసెంబర్ 19 వైరా (అక్షరం న్యూస్)
వైరా మండలం తాటిపూడి సర్పంచ్ జవ్వాజి అశ్విని నాగరాజు శుక్రవారం వైరాలో పిసీసీ ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావును మర్యాదపూర్వక కలిసినారు. ఈ సందర్భంగా కట్ల రంగారావు నూతన సర్పంచ్ అశ్వినికి శుభాకాంక్షలు తెలిపి గ్రామపంచాయతీని అభివృద్ధి పథంలో ముందుకు నడపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంపాటి శేషగిరి, కట్ల నాగరాజు ,కట్ల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు .

## మద్నూర్ కేంద్రంలో ఫుట్ వేర్ షాపు ప్రారంభం



మద్నూర్ / డిసెంబర్ 19 (అక్షరం న్యూస్ - కామారెడ్డి )
మద్నూర్ కేంద్రంలో నూతన ఫుట్ వేర్ (చెప్పు)ల దుకాణం ప్రారంభం కావడం జరిగింది. శుక్రవారం రోజున మధ్యాహ్నం కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రారంభించడం జరిగింది. డోంగ్లీ మండలం సిర్పూర్ గ్రామ వాసి నూతన చెప్పుల దుకాణం పోలీస్ స్టేషన్ ఎదురుగా షేటర్ లో చెప్పుల దుకాణం పెట్టారు. ఈ షాపులో కావలసిన నాణ్యమైన సరసమైనా ధరకు దొరకడం జరుగుతుందని షాపు యజమాని తెలిపారు. ఉమ్మడి మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయా గ్రామస్థులు ప్రారంభోత్సవ కార్యక్రమం లో పాల్గొన్నారు. షాపు ప్రారబోత్సవానికి వచ్చిన మద్నూర్ సర్పంచ్ ఉష కుటుంబ సభ్యుడు సంతోష్ మేస్త్రి, సిర్పూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ముల్తాన్ పటేల్ , సీనియర్ రిపోర్టర్ సంగయప్ప కు శాలువా తో సన్మానం చేశారు.

# ఓ మంచి సినిమా ప్రయత్నంలో ఉన్నాం





## డెకాయిట్‌పై అడవి శేష్ కామెంట్

ఆలస్యమైనా ప్రేక్షకులకు మంచి సినిమా అందించాలన్నదే నా తపన. అంతర్జాతీయ ప్రమాణాలతో రూపొందుతున్న 'డెకాయిట్' విషయంలో మేమంతా గర్వపడుతున్నాం అని అడివి శేష్ అన్నారు. ఆయన కథానాయకుడిగా... షానియల్ డియో దర్శకత్వంలో రూపొందుతున్న సినిమానే 'డెకాయిట్'. మృణాల్ ఠాకూర్ కథానాయిక. అనురాగ్ కశ్యప్ కీలక పాత్ర పోషించారు. అన్నపూర్ణ స్టూడియోస్ సమర్పణలో సుప్రియ యార్లగడ్డ నిర్మిస్తున్నారు. సునీల్ నారంగ్ సహ నిర్మాత. ఈ చిత్రం వచ్చే ఏడాది మార్చి 19న ప్రేక్షకుల ముందుకు రానుంది.

గురువారం హైదరాబాద్‌లో టీజర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కథానాయకుడు అడివి శేష్ మాట్లాడుతూ ఎక్కడికి పోయాడు? ఏం చేస్తున్నాడు? అంటూ నా గురించి ఎక్స్‌లో చర్చ జరుగుతోంది. నేను ఎక్కడికీ పోలేదు. ఈ సినిమానే చేస్తున్నా. ఇలా చాలా పెద్ద సినిమా. తెలుగు, హిందీ భాషల్లో చేశాం. నేను, షానియల్ కలిసి రాశాం. అనురాగ్ కశ్యప్ మాకు మార్గనిర్దేశనర చేశారు. మృణాల్ అద్భుతమైన నటనని ఇందులో చూస్తారు. ఈ సినిమా అంతర్జాతీయ ప్రమాణాలతో రూపొందడానికి కారణం నిర్మాత సుప్రియ. సునీల్, జాన్వి ఈ సినిమాని మరింత ముందుకు తీసుకెళుతున్నారు. ప్రేక్షకుల మనసుల్లో ఎప్పటికీ గుర్తుండిపోయే పాత్రల్లో నటించడమే నా లక్ష్యం అని అన్నారు. మృణాల్ ఠాకూర్ మాట్లాడుతూ నా మనసుకు దగ్గరైన సినిమా ఇది. హృదయం పెట్టి పనిచేశా. 'సీతారామం' సినిమాని స్వప్నతో, ఇప్పుడు సుప్రియ... మహిళా నిర్మాతలతో కలిసి సినిమా చేయడం చాలా బాగుంది. శేష్ పాత్ర చాలా బాగుంటుంది. ఈ సినిమాకోసం ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నా' అన్నారు. దర్శకుడు మాట్లాడుతూ 14ఏళ్ల కిందట కాలిఫోర్నియాలో శేష్ అన్నను కలిసినప్పుడు ఒక కథ గురించి మాట్లాడుకున్నాం. అక్కడ మొదలైన ప్రయాణం ఈ సినిమా వరకూ చేరింది. నేను ఈ దేశంలో ఉండటానికి కారణం ఆయనే. ఆయన మార్గనిర్దేశకత్వరలోనే ఈ సినిమా చేశానని అన్నారు.

# 3-1తో సిరీస్ గెలుపొందిన టీమిండియా ..

## పాండ్యా బ్యాటుతో, వరుణ్ బంతితో..

నిరుడు టీ20 ప్రపంచ కప్ నుంచి భారత జట్టు అన్‌స్టాపబుల్‌గా దూసుకెళ్తోంది. ఇటీవల ఆస్ట్రేలియా పర్యటనలో సిరీస్ పట్టేసిన టీమిండియా ఈసారి 30 పరుగులతో దక్షిణాఫ్రికాను చిత్తు చేసింది. శుక్రవారం అహ్మదాబాద్‌లో హార్దిక్ పాండ్యా (63), తిలక్ వర్మ(73)లు మెరుపు హాఫ్ సెంచరీలతో భారీ స్కోర్ అందించగా.. బంతితో వరుణ్ చక్రవర్తి(4-53), బుమ్రా(2-17)లు రెచ్చిపోయారు. అంతే.. ఒత్తిడికి లోనైన సఫారీ టీమ్ ఓటమిపాలైంది. టెస్ట్ సిరీస్ కోల్పోయినా వన్డే, పొట్టి ట్రోఫీలు హస్తగతం చేసుకొని ఫ్యాన్స్‌ను ఖుషీ చేసింది భారత్. పొట్టి సిరీస్‌లో ప్రత్యర్థి ఎవరైనా విజయం మాదే అన్నట్టుగా భారత్ జోరు కొనసాగుతోంది. ఇప్పటికే వరుసగా 6 ట్రోఫీలు గెలుచుకున్న టీమిండియా స్వదేశంలో





దక్షిణాఫ్రికాను ఓడించి సిరీస్ పట్టేసింది. టీమిండియా నిర్దేశించిన 232 పరుగుల భారీ ఛేదనలో దక్షిణాఫ్రికా ఇన్నింగ్స్‌ను దూకుడుగా ఆరంభించింది. ఓపెనర్ క్వింటన్ డికాక్(65) సిక్సర్లు, ఫోర్లతో హోరెత్తించాడు. దాంతో.. స్కోర్ బోర్డు పరుగులు తీసింది. డికాక్ విధ్వంసంతో పవర్ ప్లేలో వికెట్ కోల్పోకుండా 67 రన్స్ చేసింది. తర్వాత బంతి అందుకున్న వరుణ్ చక్రవర్తి మొదటి ఓవర్లోనే రీజా హెండ్రిక్స్(13)ను ఔట్ చేసి బ్రేకిచ్చాడు.

డెవాల్డ్ బ్రెవిస్(31) జతగా దంచేస్తున్న డికాక్‌ను బుమ్రా రిటర్న్ క్యాచ్‌తో వెనక్కి పంపాడు. 13వ ఓవర్లో చక్రవర్తి వరుస బంతుల్లో ఎడెన్ మర్క్‌రమ్(6)ను ఎల్బీగా.. డొనొవాన్ ఫెరీరా(0)ను బౌల్డ్ చేసి మ్యాచ్‌ను టీమిండియావైపు తిప్పాడు. ఆ తర్వాత పాండ్యా ఓవర్లో 6, 4 బాదిన డేవిడ్ మిల్లర్(18)ను అర్ష్‌దీప్ బోల్తా కొట్టించాడు. చివరి ఓవర్లో లిండే(16)ను ఔట్ చేసి సఫారీలను ఒత్తిడిలో పడేశాడు. కానీ, మార్కో యాన్సన్(14) వరుసగా రెండు సిక్సర్లతో స్కోర్ 170 దాటింది. బుమ్రా ఓవర్లో రివ్యూతో యాన్సెన్ వెనుదిరగగా పర్యాటక జట్టు ఓటమి ఖాయమైంది.

## పాండ్యా, తిలక్ సునామీ ఇన్నింగ్స్

టీ20 వరల్డ్‌కప్ సన్నాహక సిరీస్‌తో పునరాగమనం చేసిన హార్దిక్ పాండ్యా(63: 25 బంతుల్లో 5 ఫోర్లు, 5 సిక్సర్లు) అహ్మదాబాద్‌లో చితక్కొట్టాడు. తన పవర్ హిట్టింగ్‌తో దక్షిణాఫ్రికా బౌలర్లను బెంబేలెత్తించిన పాండ్యా జట్టుకు భారీ స్కోర్ అందించాడు. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన టీమిండియాకు ఓపెనర్లు సంజూ శాంసన్(37), అభిషేక్ శర్మ(34)లు శుభారంభమివ్వగా.. కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్(5) ఎప్పటిలానే విఫలమయ్యాడు. సూర్య ఔటయ్యే సరికి స్కోర్ 115-3. ఆ దశలో క్రీజులోకి వచ్చిన పాండ్యా ఆలస్యం చేయకుండా ఉతుకుడే పనిగా పెట్టుకున్నాడు. లిండే, కార్బిన్ బాష్ ఓవర్లలో బౌండరీలతో రెచ్చిపోయిన అందుకున్నాడు. ఆ తర్వాత కూడా తనదైన విధ్వంసక ఆటతో స్కోర్‌బోర్డును పరుగులు పెట్టించాడు. పాండ్యాకు జతగా తిలక్ వర్మ(73: 42 బంతుల్లో 10 ఫోర్లు, సిక్సర్) స్వీప్ షాట్లతో హోరెత్తించి అర్ధ శతకం బాదాడు. వీరిద్దరూ పోటీపడుతూ బౌండరీలు బాదేయగా సఫారీ బౌలర్లు నీరుగారిపోయారు. పాండ్యా, తిలక్ మెరుపులతలో 17 ఓవర్లకే స్కోర్ 200 దాటింది. చివరి మూడు ఓవర్లలో 31 రన్స్ రాగా.. సఫారీలకు 232 పరుగుల భారీ లక్ష్యాన్ని నిర్దేశించింది టీమిండియా.

# వైస్ కెప్టెన్ గిల్ ఎంపికపై ఉత్కంఠ

క్రికెట్ అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న తరు ణం రానే వచ్చింది. 2026 టీ20 ప్రపంచ కప్?కు సమయం దగ్గరపడుతున్న వేళ, డిఫెండింగ్ ఛాంపియన్ టీమ్‌ఇండియా తన అస్త్రశస్త్రాలను సిద్ధం చేసుకుంటోంది. ఈ మెగా టోర్నీలో బరిలోకి దిగే భారత జట్టు కూర్పు ఎలా ఉండబోతోంది? ఎవరెవరికి ఛాన్స్ దక్కుతుంది? అనే ప్రశ్నలకు రేపు సమాధానం దొరకనుంది. ముంబయిలోని బీసీసీఐ హెడ్ క్వార్టర్స్‌లో శనివారం జరగబోయే అత్యంత కీలకమైన సమావేశంపై ఇప్పుడు అందరి దృష్టి పడింది. కేవలం ద్వైపాక్షిక సిరీస్ కోసమే కాకుండా, ప్రపంచ కప్‌ను ద ృష్టిలో ఉంచుకుని ఈ ఎంపిక జరగనుండటంతో సర్వత్రా ఆసక్తి నెలకొంది. సౌతాఫ్రికాతో సిరీస్ ముగిసిన వెంటనే భారత సెలెక్టర్లు ముంబయిలో సమావేశం కానున్నారు. డిసెంబర్ 20న జరగనున్న ఈ భేటీలో న్యూజిలాండ్?తో జరగబోయే హోమ్ సిరీస్?కు, అలాగే 2026 టీ20 వరల్డ్ కప్‌కు సంబంధించిన జట్టును ఎంపిక చేయనున్నారు. ఈ సమావేశం అనంతరం కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్, చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ మీడియా ముందుకు వచ్చి వివరాలు వెల్లడించే అవకాశం ఉంది. అహ్మదాబాద్‌లో సౌతాఫ్రికాతో మ్యాచ్ ముగించుకుని సూర్య నేరుగా ముంబయి చేరుకోను న్నాడు. సౌతాఫ్రికాతో సిరీస్ ముగిసిన వెంటనే భారత సెలెక్టర్లు ముంబయిలో సమావేశం కానున్నారు. డిసెంబర్ 20న జరగ నున్న ఈ భేటీలో న్యూజిలాండ్‌తో జరగబోయే హోమ్ సిరీస్?కు, అలాగే 2026 టీ20 వరల్డ్ కప్‌కు సంబంధిం చిన జట్టును ఎంపిక చేయనున్నారు. ఈ సమావేశం అనంతరం కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్, చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ మీడియా ముందుకు వచ్చి వివరాలు వెల్లడించే అవకాశం ఉంది. అహ్మదాబాద్?లో సౌతాఫ్రికాతో మ్యాచ్ ముగించుకుని సూర్య నేరుగా ముంబయి చేరుకోనున్నాడు. జట్టులో చాలావరకు స్థానాలు ఖరారైనప్పటికీ, కొన్ని స్లాట్స్ విషయంలో మాత్రం ఇంకా సందిగ్ధత కొనసాగుతోంది. ముఖ్యంగా వైస్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ ఫామ్ ఆందోళన కలిగిస్తోంది. ఆసియా కప్ సమయంలో వైస్ కెప్టెన్?గా ఎంపికైన గిల్, పొట్టి ఫార్మాట్?లో మాత్రం తడబడుతున్నాడు. అతని కోసం సంజు శాంసన్?ను బ్యాటింగ్ ఆర్డర్?లో మార్చడం లేదా పక్కన పెట్టడం వంటివి జరిగాయి. దీనికి తోడు లఖ్?నవూ టీ20కి ముందు గిల్ మెడ గాయంతో ఇబ్బంది పడ్డాడు. దీంతో అతను ఫిట్ నెస్ సాధిస్తాడా? లేద సెలెక్టర్లు కఠిన నిర?యం తీసుకుంటారా? అనేది చూడాలి. న్యూజిలాండ్ సిరీస్?ను టీమ్‌ఇండియా వరల్డ్ కప్ సన్నాహకాల్లో చివరి అంకంలో భాగంగా చూస్తోంది. ఇప్పటికే అందుబాటులో ఉన్న ఆటగాళ్ల ఫామ్?ను బట్టి పటిష్టమైన జట్టును తయారు చేయాలని మేనేజ్?మెంట్ భావిస్తోంది. ఈ ఎంపికలో సీనియర్లకు విశ్రాంతి ఇస్తారా? లేక యువకులకు పెద్దపీట వేస్తారా? అనేది ఆసక్తికరంగా మారింది. ఏది ఏమైనా రేపు సాయంత్రానికల్లా వరల్డ్ కప్ భారత జట్టుపై ఒక క్లారిటీ వచ్చేస్తుంది.

# నిధి అగర్వాల్ పట్ల అనుచిత ప్రవర్తన

## దర్యాప్తు చేపట్టిన పోలీసులు



నిధి అగర్వాల్ గత కొన్ని రోజులుగా టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారిన పేరు. ఇటీవల హైదరా బాద్‌లోని లూలు మాల్‌లో 'రాజాసాబ్' సినిమా సాంగ్ ప్రమోషన్ కార్యక్ర మంలో పాల్గొన్న సందర్భంగా ఆమెకు ఎదురైన చేదు అనుభవం ఇప్పుడు పెద్ద చర్చకు దారి తీసింది. ప్రమోషన్ ఈవెంట్‌కు భారీగా తరలివచ్చిన అభిమానులు నిధి దగ్గరకు చేరుకునేందుకు ప్రయత్నించడంతో పరిస్థితి అదుపు తప్పింది. కొందరు హద్దులు దాటి ప్రవర్తించడంతో నిధి తీవ్ర అసౌకర్యానికి గురైనట్లు సమాచారం. ఈ ఘటన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో మహిళల భద్రతపై మరోసారి ప్రశ్నలు తెరపైకి వచ్చాయి. పరిస్థితి తీవ్రతను గమనించిన బాడీగార్డులు వెంటనే రంగంలోకి దిగడంతో నిధిని అక్కడి నుంచి సురక్షితంగా బయటకు తీసుకెళ్లారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించారు. ఈ నేపథ్యంలో నిధి అగర్వాల్‌కు సంబంధించిన పాత వీడియోలు, ఇంటర్వ్యూల్లో చేసిన వ్యాఖ్యలు నెట్టింట మళ్లీ వైరల్ అవుతున్నాయి. ముఖ్యంగా ఆమె గతంలో కాస్టింగ్ కౌచ్ అంశంపై చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు మరోసారి చర్చనీయాంశంగా మారాయి. ఓ ఇంటర్వ్యూలో నిధి మాట్లాడుతూ, సినిమా పరిశ్రమలో కాస్టింగ్ కౌచ్ అనేది 'రాక్షసి లాంటిదని' పేర్కొన్నప్పటికీ, అది తనకు వ్యక్తిగతంగా ఎదురుకాలేదని చెప్పింది. అలాంటి పరిస్థితి వస్తే చాలా బాధగా అనిపిస్తుందని ఆమె స్పష్టం చేసింది. ఇప్పుడు లూలు మాల్ ఘటన తర్వాత ఆమె అప్పటి వ్యాఖ్యలు మరోసారి వెలుగులోకి రావడంతో, అభిమానులు మరియు నెటిజన్లు నిధికి మద్దతుగా నిలుస్తున్నారు. ప్రస్తుతం నిధి అగర్వాల్ డైరెక్టర్ మారుతి దర్శకత్వంలో ప్రభాస్ నటిస్తున్న భారీ చిత్రం 'రాజాసాబ్'లో కథానాయికగా నటిస్తోంది.

# యువరాజ్ సింగ్, ఉతప్ప ఆస్తులు ఈడీ అటాచ్

## బెట్టింగ్ యాప్ ప్రమోషన్ కేసులో కీలక పరిణామం



ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్ ప్రమోషన్ కేసులో కీలక పరిణామం జరిగింది. భారత మాజీ క్రికెటర్లు యువరాజ్ సింగ్, రాబిన్ ఉతప్ప ఆస్తులను ఎన్?ఫోర్స్?మెంట్? డైరెక్టరేట్ (ఈడీ) అటాచ్ చేసింది. ఇందులో యువరాజ్ సింగ్ రూ.2.5 కోట్లు, ఉతప్ప రూ.8.26 లక్షల విలువైన ఆస్తులు ఉన్నాయి. ఈ ఇద్దరు ఆటగాళ్లతోపాటు ప్రముఖ సినీ సెలబ్రిటీల ఆస్తులను సైతం ఈడీ అటాచ్ చేసింది. మొత్తం రూ. 7.93 కోట్ల విలువైన ఆస్తులను ఈడీ అటాచ్ చేసింది. ఈ లిస్ట్?లో యువీ, ఉతప్పతోపాటు సినీ నటులు ఊర్వశీ రౌతెలా, సోనూ సూద్, మిమి చక్రహోర్తి, అంకుశ్ హజారా, నేహా శెట్టి ఉన్నారు. వీళ్లంతా గతంలో '1%ఇదీవ్%' అనే ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరించారు. ఈ అక్రమ బెట్టింగ్ యాప్ కేసు వ్యవహారంలో ఇప్పటికే వీళ్లకు నోటీసులు ఇచ్చిన దర్యాప్తు సంస్థ విచారించింది. అలాగే అనేక మందిని ఈ యాప్ లూటీ చేసినట్లు దర్యాప్తు సంస్థ విచారణలో తేలింది. ఇదే కేసులో ఇప్పటికే మాజీ క్రికెటర్లు సురేశ్ రైనా, శిఖర్ ధావన్ ఆస్తులను కూడా ఈడీ అటాచ్ చేసింది. మొత్తం రూ.11.14 కోట్ల విలువైన ఆస్తులను ఈడీ అటాచ్ చేసింది. ఈ సెలబ్రిటీలు అందరూ ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్ 1%ఇ% తో ఎండార్స్?మెంట్ అగ్రిమెంట్లు చేసుకున్నారని, సోషల్ మీడియాలో యాప్?ను ప్రమోషన్ చేశారని దర్యాప్తులో స్పష్టమైంది. కాగా, 2011 వన్డే వరల్డ్?కప్?లో టీమ్‌ఇండియా ఛాంపియన్?గా నిలవడంలో యువరాజ్ సింగ్ కీలక పాత్ర పోషించారు. ఆల్?రౌండ్ ప్రదర్శనతో అదరగొట్టిన యువీ ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్?గా నిలిచాడు. ఇక 2019లో యువీ అంతర్జాతీయ క్రికెట్?లో అన్ని ఫార్మాట్లకు రిటైర్మెంట్ ఇచ్చేశాడు.

# ఉపాధి హామీ పథకం సవరణలకు నిరసన

- రాష్ట్రవ్యాప్తంగా లెఫ్ట్ కార్మిక సంఘాల ఆందోళన
- ప్రజావ్యతిరేక విధానాలపై పోరాడుతామన్న సిపిఎం




అమరావతి/విశాఖపట్టణం,డిసెంబర్19 (అక్షరం న్యూస్)

ఉపాధి హామీ పథకం సవరణలకు వ్యతిరేకంగా. వామపక్షాలు, కార్మిక, వ్యవసాయ, రైతు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం రాష్ట్రంలో పలుచోట్ల నిరసనలు నిర్వహించారు. ఉపాధి హామీ పథకం సవరణలకు వ్యతిరేకంగా వామపక్షాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటం సాగిస్తామని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు తెలిపారు. ఈ చట్టాన్ని తిరిగి పునరుద్ధరించే వరకు పోరాటం సాగుతుందని స్పష్టం చేశారు. శుక్రవారం విశాఖపట్నం జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద సిపిఎం ఆధ్వర్యంలో నోటికి నల్ల రిబ్బన్లు కట్టుకొని దీక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా గాంధీజీ విగ్రహానికి సిపిఎం నాయకులు వి.శ్రీనివాసరావు, కె.లోకనాథం, సిహెచ్ నర్సింగరావు, ఎం.జగ్గు నాయుడు, తదితరులు కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం శ్రీనివాసరావు మీడియాతో మాట్లాడుతూ ?. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి కేంద్రం చేస్తున్న సవరణలను రద్దు చేయాలన్నారు. చట్టబద్ధ హక్కుగా ఉన్న ఈ పథకాన్ని రద్దు చేసేందుకు కేంద్రం చేస్తున్న కుట్రలను తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు చెప్పారు. యుపిఎ ప్రభుత్వంపై వామపక్షాలు తీసుకువచ్చిన ఒత్తిడి ఫలితంగా రూపుదిద్దుకున్న మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధిహామీ చట్టం మౌలిక స్వభావాన్ని కేంద్ర ప్రభుత్వం మారుస్తోందన్నారు. వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్ గార్ అండ్ అజీవిక మిషన్ (విబి–జి రాం జి) పేరుతో ఉపాధి హామీ పథకానికి 'రాంరాం' పలకనుందన్నారు. రాజ్యాంగంలో పేర్కొన్న విధంగా పని హక్కుగా ఉన్న పాతచట్టాన్ని మార్చి ఇదొక సాధారణ పథకంగా అమలు చేయనున్నారని తెలిపారు. సాధారణ పథకంగా దీనిని మారిస్తే, ఈ పథకం కొనసాగవచ్చు లేదా రద్దు చేయవచ్చు అన్నారు. ఇప్పటివరకు వ్యవసాయ కార్మికుల డిమాండ్ ను బట్టి ఉపాధి కల్పించే విధానాన్నిమార్చేసి అవసరాన్ని (సప్లయిని బట్టి పనులు పెట్టడం అంటే ఈ పథకం మౌలిక స్వభావాన్ని నిర్వీర్యం చేయడమేనని విమర్శించారు. కొత్త పథకంలో పనిదినాలు 100 నుండి 125 రోజులకు పెంచనున్నట్లు చెప్పడం ప్రజలను మభ్యపెట్టేందుకేనన్నారు. వ్యవసాయ పనులు రద్దీగా ఉండే సమయాల్లో 60 రోజుల ఉపాధిని నిలుపుదల చేయడం వల్ల అత్యంత అవసరమైన సమయాల్లో గ్రామీణ కార్మికులకు పని నిరాకరించబడుతోందని వివరించారు. తద్వారా వారిని కొద్దిమందిగా ఉండే భూస్వాములపై ఆధారపడేలా చేయడం గర్హనీయ మన్నారు. యంజిఎన్ఆర్ ఈజిఎగా ఉన్న ఈ పథకం పేరును మార్చడం మహాత్ముడిని అవమానించడమే నన్నారు. ఉపాధి హామీ పథకం అమలులో కీలకమైన రాష్ట్రాల భాగస్వామ్యం కొత్త బిల్లు వల్ల నామమాత్రంగా మారుతుందని చెప్పారు. అంతేకాకుండా మరోవైపు 10 నుండి 40 శాతానికి రాష్ట్రాలపై భారం పెంచారని వివరించారు. ఈ పథకం అమలుకు ఇప్పటివరకు కేంద్రం ఇస్తున్న 90 శాతం నిధులను 60 శాతానికి తగ్గించి రాష్ట్రాలపై వేల కోట్ల అదనపు భారం వేస్తున్నారని తెలిపారు. కొత్త పథకం ప్రకారం అందుకే ఖర్చును ముందుగా రాష్ట్రాలు భరించాల్సి ఉంటుందన్నారు. ఆ తర్వాత కేంద్రం తిరిగి ఆ సొమ్మును రాష్ట్రాలకు చెల్లిస్తామని చెబుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వానికి రాముడు పేరుతో పథకం పెట్టాలని భావిస్తే పట్టణ పేదల ఉపాధి పథకాన్ని ప్రవేశపెట్టి దానికి ఆ పేరు పెట్టుకోవచ్చునన్నారు. గ్రామీణీలకు మేలు చేసే పథకం పేరులో గాంధీ పేరుని తొలగించడం మాత్రం సహించేది లేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు కె.లోకనాథం, సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఎం.వి.నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి సిహెచ్.నరసింగరావు, ఉత్తరాంధ్ర జిల్లాల పట్టబద్రుల మాజీ ఎమ్మెల్సీ ఎం.వి.ఎస్.శర్మ, ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమాదేవి, సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## కొత్త కొత్త ఎత్తులతో సైబర్ మోసాలు

- న్యూ ఇయర్ గిఫ్ట్, క్రిస్మస్ గిఫ్ట్ లింక్‌లను క్లిక్ చేయవద్దు
- అప్రమత్తంగా ఉండకుంటే అంతే సంగతులు
- హెచ్చరించిన సైబర్ పోలీసులు

హైదరాబాద్,డిసెంబర్19(అక్షరం న్యూస్)

క్రిస్మస్ గిఫ్ట్, న్యూఇయర్ గిఫ్ట్ అంటూ సైబర్ నేరగాళ్లు చేసే మోసాల బారిన పడవద్దని పోలీసులు హెచ్చరించారు. ఎప్పటికప్పుడు మారుతున్న సమాజంలోని పరిస్థితులకు అనుగుణంగా సైబర్ నేరగాళ్లు వారి నేర విధానాన్ని మార్చుకుంటూ ప్రజలను మోసం చేయడానికి కొత్త కొత్త మార్గాలను ఎంచుకుంటున్నారని ప్రజలను హెచ్చరించారు. పండుగ సీజన్ ప్రారంభమైన వెంటనే ఆన్‌లైన్ షాపింగ్ ప్లాట్ ఫారమ్‌లలో విపరీతమైన విక్రయాలు ప్రారంభమవుతాయని కొంత మందికి క్రిస్మస్ గిఫ్ట్ అంటూ, న్యూఇయర్ గిఫ్ట్ అంటూ వాట్సాప్ లేదా ఇమెయిల్‌లో సందేశాలతో లింక్ లు వస్తుంటాయని, ఆ లింక్ లను క్లిక్ చేసి మోసపోవద్దని, చిన్నగా 500 డాలర్ల గిఫ్ట్ కార్డ్‌ను గెలుచుకోండి అని మెసేజ్‌లు వస్తుంటాయని, ఆ లింక్ లపై క్లిక్ చేసిన తర్వాత దానితో ఓ లింక్ కూడా ఉంటుందని, దీనికి ఇచ్చే కాప్షన్ కూడా మిమ్ములను ఆ లింక్ క్లిక్ చేసే విధంగా పురిగొల్పుతుందన్నారు. కాబట్టి ఎలాంటి పరిస్థితిలలోను అపరిచితుల నుంచి వచ్చిన లింక్ లపై క్లిక్ చేయవద్దని, మీ వ్యక్తిగత సమాచారం పాన్‌కార్డు నంబర్, పాన్‌కార్డ్ ఫోటోలు అపరిచిత లింక్ లలో పంచుకోవద్దు అని సూచించారు. ఒకవేళ ఆ లింక్‌లో వివరాలు ఇస్తే మీ వ్యక్తిగత వివరాలు మీ ఫోన్ నంబర్ ఆధారంగా మీ బ్యాంక్ ఎకౌంట్ నుంచి డబ్బులు ఖాళీ అవుతాయని హెచ్చరించారు. ఆన్‌లైన్ మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలని, ఒకవేళ ఏదైనా సైబర్ నేరానికి గురైతే వెంటనే సంబంధిత మీ దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్ కి వెళ్ళి ఫిర్యాదు చేయాలని, లేదా సైబర్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కు, మీ దగ్గర లోని పోలీసు స్టేషన్ నంబర్ కు గాని కాల్ చేయాలని, లేదా నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ లో ఫిర్యాదు చేయాలని తెలిపారు.

# ప్రజా సమస్యలపై పట్టింపు లేని సమావేశాలు !



హైదరాబాద్,డిసెంబర్19 (అక్షరం న్యూస్)

పార్లమెంట్ శీతాకాల సమావేశాలను కూడా మమ అనిపించారు. ఏ సమస్యపైనా సమగ్ర చర్చ జరగకుండానే సాగాయి. ఈ సమావేశాల్లో కూడా అధికార ఎన్‌డిఎ కూటమిదే పైచేయిగా సాగింది. ఒకప్పుడు విపక్షాలది పైచేయిగా ఉండేది. విపక్షంలో అనుభవ రాహిత్యం కొట్టొచ్చినట్లుగా కనిపిస్తోంది. డిసెంబరు 1న ప్రారంభమైన పార్లమెంట్ శీతాకాల సమావేశాలు తొలినాటి నుండి గందరగోళంగానే సాగాయి. అందుకే ప్రభుత్వంపై పైచేయి సాధించడంలో, ప్రజల పక్షాన కొట్లాడంలో విఫలం అయ్యారు. పార్లమెంటులో గొడవ పడడం, వాకౌట్ చేయడం, బయట ధర్నాలు చేయడం పరిపాటిగా మారింది. సమస్యలపై కేంద్రాన్ని నిలదీసే సత్తా ఉన్న నేతలు కానరావడం లేదు. అందుకే ప్రభుత్వం తాను కోరుకున్నట్లుగా వందేమాతరంపై చర్చించింది. ఎన్నికల సంస్కరణలపై తూతూమంత్రంగా చర్చ సాగింది. ఉపాధిహామీని రద్దు చేసి జీ రాం జీ బిల్లును ఆమోదించింది. ఢిల్లీ కాలుష్యంపై ఆందోళన వ్యక్తం అవుతోంది. దీనిపై సమగ్రంగా చర్చించి, పరిస్కారం కనుగొనే ప్రయత్నం చేయడంలో అధికార, విపక్షం పూర్తిగా విఫలం అయ్యింది. ఇంతటి తీవ్ర సమస్యపై పార్లమెంటు సభ్యుల్లో అవగాహన కొరవడడం ప్రజల దురదృష్టం. ఇలాంటి వారు ఏ సమస్య పైనా సీరియస్‌గా చర్చిస్తారని అనుకోవడం బుద్ధి తక్కువే అవుతుంది. ఇక అన్నింటికి మించి పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్న ప్రతి సందర్భం లోనూ ప్రధాని మోడీ విదేశీ పర్యటనలో ఉంటున్నారు. చర్చలో పాల్గొనడం, సమాధానం చెప్పడం అన్నది అరుదుగా కనిపిస్తోంది. అలాగే ప్రధాని తరవాత విపక్షనేత కూడా రాహుల్ జర్మనీ చెక్కేశారు. అసలు సమావేశాల సందర్భంగా ఇలాంటి పర్యటనలు లేకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉంది. ఇక కార్మిక చట్టాలపై సర్వత్రా వ్యతిరేకత వస్తోంది. ప్రధానంగా లెఫ్ట్ పార్టీలు వీటిని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. దేశం ఎదుర్కొంటున్న ప్రజా సమస్యలు పార్లమెంట్ సమావేశాల్లో కనీస ప్రస్తావనకు కూడా రాలేదు. తొమ్మిది రాష్ట్రాలు, మూడు కేంద్ర పాలిత ప్రాంతాల్లో అమలవుతున్న రెండవ విడత ఓటర్ల జాబితా సవరణ పై ఎన్నికల సంస్కరణ పేరుతో చర్చించినా విపక్షాలు సఫలం కాలేదు. అనేక అంశాలను చర్చించాల్సి ఉన్నా కేవలం సర్‌పై మాత్రమే దృష్టి సారించింది. బీహార్ ఎన్నికల ఫలితాలను ఈ 'సర్' తలకిందులు చేసిందని ప్రతిపక్షాలు గగ్గోలు పెడుతున్నా కనీస వివరణ ఇవ్వడానికి కూడా కేంద్రం సిద్ధం కాలేదు. రెండవ విడత సవరణ జరుగుతున్న రాష్ట్రాల్లో సుమారు 11 కోట్ల మంది ఓటు హక్కు కోల్పోయే ప్రమాదం ఉందని ప్రతిపక్షాలు ఆందోళన చేయడమే తప్ప సూటిగా జరిగే తప్పులను లేవనెత్తలేక పోయారు. ఎవరి ఓటు గల్లంతు అవుతుందో చెప్పడం లేదు. ప్రజాస్వామ్య సౌధానికి పునాది అయిన ఓటునే 'సర్' బీటలుబారుస్తుందనడం ద్వారా ఆరోపణలు చేయడం తప్ప ఆధారాలతో నిలదీయడంలో విపక్షం పూర్తిగా విఫం అయ్యింది. ఇకపోతే ఇప్పటి వరకు అమలులో వున్న కార్మిక, కర్షక చట్టాలు సమగ్రమైనవి, సర్వసమస్యలను పరిష్కరించేవి కాకపోయినా మార్పులు చేశారు. 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా కుదించేశారు. కోట్ల మంది గ్రామీణ కూలీలకు 'పని' గ్యారంటీగా ఉన్న ఉపాధి హామీ చట్టాన్ని పథకం పేరు మారింది. పనితీరు మారింది. నిధులు విడుదలా మారింది. దేశ సైనిక, ఆర్థిక రక్షణకు తోడ్పడిన అణు, బీమా రంగాల్లోకి నూరు శాతం విదేశీ పెట్టుబడుల ప్రవేశానికి అనుమతులు ఇచ్చే బిల్లులను ఆమోదించారు. సెల్‌ఫోన్‌ల ద్వారా వ్యక్తుల రహస్యాలను సేకరించేందుకు ఉద్దేశించిన 'సంచార్ సాథి' బిల్లును తీసుకురావడానికి ప్రయత్నించి, ప్రతిఘటనతో వెనక్కు తగ్గారు. 71 పాత చట్టాలను రద్దు లేదా సవరణ చేసే మరో బిల్లును పార్లమెంట్ ఆమోదించింది. పార్లమెంట్ సమావేశాలకు కొద్ది రోజుల ముందు ఢిల్లీ ఎర్రకోట సమీపంలో జరిగిన పేలుళ్లు, రక్షణ వైఫల్యాలు, ఉగ్రవాద నిర్మూలనకు కేంద్రం

చేపడుతున్న చర్యల గురించి పార్లమెంట్‌కు చెప్పాల్సిన బాధ్యతను విపక్షంతో పాటు కేంద్రం కూడా విస్మరించింది. అలాగే 'వికసిత భారత్' రాజధాని ఢిల్లీలోని ఒకరోజు నివసిస్తే కాలుష్యం వల్ల 15 సిగరెట్లు కాల్చినంతగా ఆరోగ్యం చెడిపోతుందని నిపుణులు చెబుతున్నారు. ఇంతటి కాలుష్యానికి కారణాలు ఏమిటన్నదాని నివారణకు తీసుకుంటున్న చర్యలు ఏమిటో, ప్రజలు ఏమి చేయాలో పార్లమెంట్ సాక్షిగా ప్రభుత్వం చెబుతుందని ఆశించినవారికి నిరాశే మిగిలింది. డాలర్‌లో రూపాయి మారకం విలువ సుమారు 91 రూపాయలకు పడిపోయింది. దీనివల్ల ముడిచమురు ధరలు పెరిగి నిత్యావసర సరుకుల ధరలతో పాటు, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు మూతపడి, అదనపు నిరుద్యోగం పెరుగుతుంది. ఇంతటి ముఖ్యమైన అంశం పార్లమెంట్‌లో ప్రస్తావనకుకూడా రాలేదు. కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని ధిక్కరించి 5 వేల విమాన సర్వీసులను రద్దు చేసి దేశ ప్రతిష్టను దిగజార్చిన ప్రైవేట్ విమాన సర్వీసు 'ఇండిగో' గురించి, హెచ్1 బి వీసా, సుంకాల పెంపు, రష్యా చమురు దిగుమతులపై ఆంక్షలు విధిస్తున్న ట్రంప్ నిర్ణయాలపై చర్చ జరపకుండా ప్రజా సమస్యలను గాలికొదిలేశారు. ఇవన్నీ చర్చించేలా ఎజెండాను సెట్ చేయాల్సిన విపక్షనేతలు మరచి పోయారు. ఇవన్నీ కూడా చర్చించి, తద్వారా సమస్యలను పరిష్కరించుకోవాల్సి ఉంది. కానీ ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ అనుభవ రాహిత్యం, ఆయన అనుచరుల వ్యూహాత్మక తప్పిదం కారణంగా అనేక సమస్యలు ఎప్పటిలానే వెనకబడి పోయాయి. ఇందుకు ప్రభుత్వాన్ని నిందించడం కన్నా చర్చను లేవనెత్తే విషయంలో విఫలం అయినందుకు విపక్షాన్ని దునుమాడాల్సిందే. అలాగే 1962 నాటి అణుశక్తి, 2010 నాటి పౌర అణు నష్టబాధ్యత చట్టాలను సవరిస్తూ ఈ పార్లమెంట్‌లో బిల్లు ఆమోదించారు. అణుశక్తి వంటి వ్యూహాత్మక, కీలక రంగంలోకి తమకిష్టమైన కార్పొరేట్ కంపెనీలకు అనుమతులు ఇచ్చి అణురక్షణ, దేశ భద్రతను ప్రమాదంలో వేశారు. కొత్త బిల్లు ప్రకారం అణు రియాక్టర్ల వల్ల ప్రమాదం జరిగినప్పుడు పౌరులకు చెల్లించాల్సిన నష్టపరిహారం యజమానుల దయాదాక్షిణ్యాలకు వదిలేసింది. ఉన్న చట్టాలే అమలు చేయని ఈ కంపెనీలు రానున్న రోజుల్లో ప్రజలకు ఏరకంగా బాధ్యత వహిస్తాయో పాలకులే చెప్పాలి.

# కార్మిక చట్టాలను తుంగలో తొక్కడం దారుణం

**కొత్త చట్టాలతో కార్మికుల హక్కులకు భంగం**

**కేంద్రం తీరుపై మండిపడ్డ లెఫ్ట్ నేతలు**




విజయవాడ,డిసెంబర్19(అక్షరం న్యూస్)

కార్మిక చట్టాల రద్దు గురించి పార్లమెంటులో చర్చ జరగాలని ప్రతిపక్షాలు పట్టుపట్టినా కేంద్ర ప్రభుత్వం పెడచెవిన పెట్టిందని లెఫ్ట్ నేతలు మండిపడ్డారు. ఈ కోడ్‌ల ప్రకారం దేశంలోని 70 శాతం పరిశ్రమల్లోని 74 శాతం కార్మికులకు ఎలాంటి చట్టబద్ధమైన హక్కులు లేకుండా పోతున్నాయి. ప్రజా సంక్షేమ చట్టాలను రద్దు చేస్తూ కేంద్రం తీసుకుంటున్న నిర్ణయాలను నివారించగలిగే స్థితి రాష్ట్రంలోని తెలుగుదేశం, జనసేన పార్టీలకు వుంది. ఈ పార్టీలు మద్దతు ఇవ్వకపోతే కేంద్ర ప్రభుత్వం మనుగడ కోల్పోతుంది. మన రాష్ట్రంలోని గ్రామీణ కూలీలకు, మౌలిక సౌకర్యాల ఏర్పాటుకు తోడ్పడుతున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కుదించి రాష్ట్రంపై భారం వేస్తున్న బిల్లును బలపరచి ఆర్థిక భారం రాష్ట్రంపై వేయవద్దని టిడిపి ఎంపీ కోరడం విడ్డూరంగా వుంది. చట్టబద్ధంగా రాష్ట్రానికి రావలసిన నిధులే ఇవ్వని కేంద్రం ఈ విజ్ఞప్తులకు, విన్నపాలకు స్పందిస్తుందా అని అన్నారు. స్వదేశీ నినాదంతో అధికారంలోకి వచ్చిన బిజెపి ఏలుబడిలో బ్రిటిష్ కాలం నాటి 12 గంటల పని విధానాన్ని అమలులోకి తెచ్చింది. కార్మికుల జన్మహక్కుగా వున్న సమ్మె హక్కు ప్రమాదంలో పడింది. గతంలో జర్మనీ, ఇటలీ దేశాల్లో ఫాసిస్టు పాలకులు చేసిన మొదటి పని కార్మిక సంఘాలను నిషేధించడం, వారి చట్టబద్ధ హక్కులను కాలరాయడం. నేడు దేశంలో అదే తరహా విధానాలు అమలవుతున్నాయని సిపిఎం నేతలు మధు, గఫూర్‌లో వేర్వేరుగా అభిప్రాయపడ్డారు. 2005లో ప్రారంభించిన మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం గ్రామీణ వ్యవసాయ కూలీలకు పనిని హక్కుగా ఇచ్చింది. ఆ హక్కును తొలగించి, రాష్ట్రాలపై నిధుల భారం వేస్తూ వికసిత్ భారత్–గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవిక మిషన్ (విబి–జి ఆర్‌ఎమ్ జి) బిల్లును ఆమోదించుకున్నారు. వారి మతతత్వ ఎజెండాకు అనుగుణంగానే పాత చట్టంలోని మహాత్మా గాంధీ పేరును తొలగించి 'రామ్' వచ్చేలా పేరు పెట్టారని మండిపడ్డారు. గత ఐదు సంవత్సరాలుగా ఉపాధి చట్టానికి కేంద్రం నిధులు తగ్గిస్తూ వచ్చింది. ఈ చట్టంలో అవినీతి జరుగుతుందని, వ్యవసాయ సమస్యలకు కారణమని, ఉచిత పథకాలు ఎంత కాలమని బిజెపి నేతలు, వారి అనుంగ మీడియా చాలా కాలంగా చేస్తున్న ప్రచారానికి తగ్గట్టుగానే కొత్త బిల్లును తెచ్చారని మండిపడ్డారు. 12.16 కోట్ల మంది గ్రామీణ పేదలకు ఇచ్చే ఈ అతికొద్ది మొత్తమే అవినీతి, అక్రమం అయితే మోడీ 11 సంవత్సరాల పాలనలో కార్పొరేట్ కంపెనీలకు రూ.17.2 లక్షల కోట్ల రుణాలను రద్దు చేయడాన్ని ఏమనాలని నిలదీశారు. ఇదికాక బ్యాంకుల్లో తీసుకున్న మరో 10 లక్షల కోట్లు చెల్లించకుండా మొండి బకాయిలుగా మార్చి బ్యాంకులను దివాళా తీయించడాన్ని ఏమనాలన్నారు. ప్రభుత్వ రంగంలో బీమా కంపెనీలు ఉండడం వల్ల ప్రజల సొమ్ముకు, దేశ ఆర్థికవ్యవస్థకు భద్రత వుంటుందని 1956లో ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలను జాతీయం చేశారు. అదే సంవత్సరం సెప్టెంబర్ 1న లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఎల్‌ఐసి) ప్రభుత్వ రంగంలో ఏర్పడింది. 98 శాతం క్లెయిమ్‌లను సకాలంలో అమలు చేసి ప్రపంచంలోనే ప్రతిష్టాత్మకమైన బీమా కంపెనీగా ఎల్‌ఐసి అభివృద్ధి చెందింది. దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నుదన్నుగా వుంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ.54.52 లక్షల కోట్ల విలువైన ఆస్తులు కలిగిఉంది. ఈ రంగాన్ని కబ్జా చేయాలని చాలా కాలంగా దేశ, విదేశీ బీమా కంపెనీలు ప్రయత్నిస్తున్నాయి. ఈ రంగంలో 50 శాతం లోపు మాత్రమే ప్రైవేట్ పెట్టుబడులు వుండాలనే నిబంధనను క్రమంగా సవరిస్తూ 74 శాతానికి పెంచారు. ఇప్పుడు ఏకంగా 100 శాతం విదేశీ పెట్టుబడులకు అనుమతిస్తూ మోడీ ప్రభుత్వం ఈ పార్లమెంట్ సమావేశాల్లో బిల్లు పాస్ చేసుకుంది. ఈ నిర్ణయం పాలసీదారుల వ్యక్తిగత గోప్యతకు, దేశ ఆర్థిక భద్రతకు అత్యంత ప్రమాదం అని వారు అభిప్రాయపడ్డారు.



## ఎన్నికల ఖర్చు వివరాలను జిరాక్స్ పత్రాలతో సమర్పించాలి ఎంపీడీవో తిరుపతి



ఓదెల/ పెద్దపల్లి డిసెంబర్ 19

(అక్షరం న్యూస్) స్థానిక సర్పంచి వార్డు సభ్యుల వివరాలు గెలిచినా మరియు ఓడిన సభ్యుల ఎన్నికల ఖర్చుల వివరాలను జిరాక్స్ పత్రాలతో ఎంపీడీవో కార్యాలయానికి సమర్పించాలని ఎంపీడీవో తిరుపతి తెలిపారు ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ 22 గ్రామాలలో పోటీ చేసిన అభ్యర్థులు గెలిచిన మరియు ఓడిన అభ్యర్థుల నుండిఎన్నికల కమిషనర్ తెలంగాణ, హైదరాబాద్ నోటిఫికేషన్ ను అనుసరించిగ్రామ పంచాయతీ ఎన్నికలలో సర్పంచ్ పదవికి మరియు వార్డు సభ్యుని పదవికి పోటీ చేసి గెలిచిన మరియు ఓడిన అభ్యర్థులు తేది. 17.12.2025 రోజు నుండి 45 రోజు వరకు ఎన్నికలలో ఖర్చు పెట్టిన వివరములు సమర్పించవలసినదిగా ఆదేశములు జారీ చేసినారు. అని సభ్యులంతా తప్పకుండా పత్రాలను సమర్పించాలని సర్పంచ్ మరియు వార్డు సభ్యులు గెలిచిన మరియు ఓడిన వారు ఎన్నికలలో ఖర్చు పెట్టిన వివరముల జిరాక్స్ ప్రతులతో సహా మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సమర్పించాలని ఎంపీడీవో తిరుపతి తెలిపారు

## ఓటమిలోనూ గెలిచిన నాయకుడు శ్రీమంతుల సదానందం ఆదర్శ వ్యాఖ్యలు



ఓదెల/ పెద్దపల్లి డిసెంబర్ 19(అక్షరం న్యూస్)

ఓదెల మండలం కొమిర గ్రామ సర్పంచ్ ఎన్నికల్లో పోటీలో నిలిచిన హెూరాహెూరీ పోరాడి ప్రత్యర్థులకు చెమటలు పుట్టించి పరాజయం పాలయ్యారు. ఫలితాల అనంతరం ఆయన స్పందిస్తూ గెలుపు ఓటములు ప్రజాస్వామ్యంలో సహజమని, ఓటమిపై ఎవ్వరూ నిరుత్సాహానికి లోనుకావద్దని సూచించారు. గెలిచినా ఓడినా ప్రజలే అసలైన విజేతలని పేర్కొన్నారు. “నేను ఎన్నికల్లో ఓడిపోయినప్పటికీ ప్రజల మనసుల్లో గెలిచాను. ప్రజల ప్రేమ, ఆదరణే నాకు అసలైన విజయంగా భావిస్తున్నాను” అంటూ ఆయన గౌరవంగా వ్యాఖ్యానించారు. ఈ ఎన్నికల పోరాటంలో తనకు మద్దతుగా నిలిచిన ప్రతి ఓటరికి కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులోనూ కొమిర గ్రామ అభివృద్ధి. ప్రజల సంక్షేమం కోసం తన వంతు కృషి కొనసాగిస్తానని హామీ ఇచ్చారు. ఎన్నికల ఫలితాలను హుందాగా స్వీకరించి, ప్రజాస్వామ్య విలువలకు కట్టుబడి ఉంటానని నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజాసేవకి అంకితం అవుతూ రాబోయే ఎన్నికల్లో కూడా అవకాశం ఉంటే తప్పకుండా మీ మధ్యలోకి వస్తానని అప్పుడు మీరు చూపించిన ఆధార అభిమానులకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు అని అన్నారు

## ప్రజాభిప్రాయ సేకరణ లో ప్రజలు లేవనెత్తిన సమస్యలు పరిష్కరించబడతాయి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- రామగుండం బొగ్గు గని ప్రాజెక్టుపై ప్రజాభిప్రాయ సేకరణ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్




పెద్దపల్లి ప్రతినిధి, డిసెంబర్ 19 అక్షరం న్యూస్

ప్రజాభిప్రాయ సేకరణ లో ప్రజలు లేవనెత్తిన సమస్యలు పరిష్కరించబడతాయని ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారు.శుక్రవారం రామగుండం బొగ్గు గని ప్రాజెక్టు పై నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి పాల్గొన్నారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి రామగిరి మండలంలోని పన్నూరు, నాగేపల్లి, లద్నాపూర్, రత్నాపూర్ , బుధవారం పేట రామాయపల్లి, కమాన్పూర్ మండలంలోని జూలపల్లి ములకలపల్లి వకీల్ పల్లి గ్రామాల సమీపంలో 4326 హెక్టార్ల విస్తీర్ణంలో 21 మిలియన్ టన్నుల ఓపెన్ కాస్ట్ బొగ్గు మైనింగ్ కొరకు రూపొందించిన డిపిఆర్ పై ప్రజాభిప్రాయ సేకరణ స్వీకరిస్తున్నామని అన్నారు. రాబోయే 40 సంవత్సరాల పాటు బొగ్గు ఉత్పత్తికి ఇబ్బందులు కలగకుండా, రామగుండంలో నూతనంగా ఏర్పాటు అయ్యే తెలంగాణ సూపర్ థర్మల్ విద్యుత్ కేంద్రాలకు అవసరమైన బొగ్గు సరఫరా చేసేందుకు ఉపయోగపడేలా ఈ ఓపెన్ కాస్ట్ మైనింగ్ పనిచేస్తుందని అన్నారు. ఓపెన్ కాస్ట్ మైనింగ్ పై ప్రజలు, వివిధ ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు అందించిన అభ్యంతరాలు సూచనలు సలహాలను నమోదు చేసి పర్యావరణ మంత్రిత్వ శాఖ న్యూ డిల్లీ కి నివేదిక అందించడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఆర్.డి.ఓ. సురేష్ ,ఈఈ పొల్యూషన్ బోర్డు బిక్షపతి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# 2037 నాటికి 244 గిగావాట్ల విద్యుత్ సామర్థ్యం లక్ష్యం,.. 12 ఏళ్లలో 159 వేల మెగావాట్లు

- 7 లక్షల కోట్ల పెట్టుబడి ప్రణాళికను ఆవిష్కరించిన ఎన్టిపిసి లిమిటెడ్

జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబరు 19: పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

దేశ విద్యుత్ రంగంలో కీలక సంస్థ అయిన ఎన్టీపీసీ రాబోయే దశాబ్దాలు మరియు అంతకు మించి తన విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని గణనీయంగా పెంచే దీర్ఘకాలిక విస్తరణ ప్రణాళికను ప్రకటించింది. 2037 నాటికి మొత్తం 244 గిగావాట్ల స్థాపిత సామర్థ్యాన్ని సాధించేందుకు దాదాపు ?7 లక్షల కోట్ల పెట్టుబడితో సమగ్ర రోడ్‌మ్యాప్‌ను రూపొందించినట్లు సంస్థ తెలిపింది.ఈ ప్రణాళిక ద్వారా సంప్రదాయ విద్యుత్ ఉత్పత్తితో పాటు స్వచ్ఛమైన, పునరుత్పాదక ఇంధన రంగాలలో తన ఉనికిని విస్తరించి, భారతదేశ ఇంధన భద్రతను మరింత బలోపేతం చేయాలని ఎన్టీపీసీ లక్ష్యంగా పెట్టుకుంది. విద్యుత్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో పనిచేస్తున్న ఎన్టీపీసీ ప్రస్తుతం దేశ విద్యుత్ డిమాండ్‌లో దాదాపు నాలుగో వంతును థర్మల్, జల విద్యుత్ మరియు పునరుత్పాదక వనరుల మిశ్రమం ద్వారా తీరుస్తోంది. ప్రస్తుతంగ్రూప్ స్థాయిలో ఎన్టీపీసీకి ప్రస్తుతం 85 గిగావాట్లకు పైగా కార్యాచరణ సామర్థ్యం ఉంది. గుజరాత్, రాజస్థాన్ వంటి రాష్ట్రాల్లో అనుబంధ సంస్థల ద్వారా అభివృద్ధి చేసిన సౌర విద్యుత్ ప్రాజెక్టుల నుంచి ఇటీవల దాదాపు 359 మెగావాట్ల సామర్థ్యం జోడించబడింది. ఇది ఎన్టీపీసీ విద్యుత్ పోర్ట్‌ఫోలియోలో పునరుత్పాదక ఇంధనం వేగంగా పెరుగుతున్న పాత్రను స్పష్టంగా చూపిస్తోంది.రుణదాతలతో నిర్వహించిన సమావేశంలో ఎన్టీపీసీ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ గుర్దీప్ సింగ్ ఈ విస్తరణ రోడ్‌మ్యాప్‌ను వివరించినట్లు కంపెనీ అధికారికంగా వెల్లడించింది. ప్రస్తుతం వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్న సుమారు 32 గిగావాట్ల



సామర్థ్య ప్రాజెక్టులు ఉన్నాయని తెలిపారు. ఈ ప్రాజెక్టుల అమలుతో 2032 నాటికి సంస్థ మొత్తం స్థాపిత సామర్థ్యాన్ని 149 గిగావాట్లకు చేర్చాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఆ తరువాతి దశలో 2037 నాటికి 244 గిగావాట్ల లక్ష్యాన్ని సాధించాలని ప్రణాళిక రూపొందించింది.ప్రతిపాదిత 7 లక్షల కోట్ల పెట్టుబడిని విస్తృత శ్రేణి ఆధునిక సాంకేతికతలు మరియు భవిష్యత్ అవసరాలకు అనుగుణమైన ఇంధన పరిష్కారాల్లో వినియోగించనున్నారు. కొత్త విద్యుత్ సామర్థ్యాన్ని జోడించడంతో పాటు, గ్రిడ్ స్థిరత్వం మరియు పునరుత్పాదక శక్తి సమగ్రతను పెంపొందించేందుకు శక్తి నిల్వ వ్యవస్థల్లోనూ పెట్టుబడులు పెట్టాలని ఎన్టీపీసీ యోచిస్తోంది. సౌర, పవన విద్యుత్ వాటా పెరుగుతున్న నేపథ్యంలో సరఫరా%-%డిమాండ్ సమతుల్యతకు పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టులు కీలక పాత్ర పోషిస్తాయని అధికారులు భావిస్తున్నారు.అంతేకాకుండా, అణుశక్తి, గ్రీన్ హైడ్రోజన్, శక్తి ఆధారిత రసాయనాల రంగాల్లోకి కూడా విస్తరించే ప్రణాళికలు ఈ రోడ్‌మ్యాప్‌లో ఉన్నాయి. విద్యుత్ రంగాన్ని కార్బన్ రహితంగా మార్చడం, అలాగే దేశ దీర్ఘకాలిక వాతావరణ లక్ష్యాలకు మద్దతు ఇవ్వడం కోసం ఈ రంగాలు అత్యంత కీలకమైనవిగా ఎన్టీపీసీ పేర్కొంది.మొత్తంగా, ఎన్టీపీసీ ప్రకటించిన ఈ విస్తరణ ప్రణాళిక సామర్థ్య వృద్ధి, సాంకేతిక వైవిధ్యీకరణ, స్థిరమైన విద్యుత్ ఉత్పత్తి దిశగా సంస్థ తీసుకుంటున్న బలమైన అడుగుగా నిలుస్తోంది. భారతదేశ వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థకు నమ్మకమైన, సరసమైన విద్యుత్‌ను అందించడంతో పాటు స్వచ్ఛమైన ఇంధన సామర్థ్యాన్ని పెంచే జాతీయ లక్ష్యాలకు ఈ దీర్ఘకాలిక దృష్టి అనుగుణంగా ఉందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. 51 సంవత్సరాలలో 85 వేల మీద పట్ల స్థాపిత సామర్థ్యానికి చేరిన ఎన్టిపిసి మరో 12 ఏళ్లలోనే 155 మెగావాట్ల సామర్థ్యానికి చేరడం విశేషం.



# ఢిల్లీ ఇండియన్ హాబిటాట్ సెంటర్‌లో ఎఫ్‌సీసీఐ అంతర్జాతీయ కాన్ఫరెన్స్





- ముఖ్య అతిథిగా పాల్గొన్న పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణలి
- నెదర్లాండ్స్ ఎన్‌ఆర్‌ఐలకు తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలని పిలుపు

జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 19 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ఢిల్లీ లోని ఇండియన్ హాబిటాట్ సెంటర్‌లో నెదర్లాండ్స్‌లో స్థాపితమైన ఫౌండేషన్ ఫర్ క్రిటికల్ ఛాయిసెస్ ఫర్ ఇండియా (ఎఫ్ సి సి ఐ) ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు నిర్వహించిన అంతర్జాతీయ కాన్ఫరెన్స్ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి పెద్దపల్లి లోక్‌సభ సభ్యులు గడ్డం వంశీకృష్ణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ కాన్ఫరెన్స్‌లో నెదర్లాండ్స్‌కు చెందిన పెద్ద సంఖ్యలో భారత దయస్పోరా పాల్గొనగా, “ఇండియా దయస్పోరా: డెడికేటెడ్ టు ది ప్రోగ్రెస్ ఆఫ్ ఇండియా” అనే అంశంపై జరిగిన సెషన్‌లో ఎంపీ గడ్డం వంశీకృష్ణ ప్రసంగించారు.ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ, భవిష్యత్ పెట్టుబడుల రంగంలో భారత్‌దేనని స్పష్టం చేశారు. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రం పారిశ్రామిక, వాణిజ్య, నూతన సాంకేతిక రంగాల్లో పెట్టుబడులకు గమ్యస్థానంగా మారిందన్నారు. వికసిత్ భారత్ %-% 2047 రోడ్‌మ్యాప్ ప్రపంచ దేశాలకు మార్గదర్శకంగా నిలుస్తోందని, ఈ దిశగా తెలంగాణ రైజింగ్ సమ్మిట్ ఇన్వెస్టర్లను ఆకర్షించడంలో కీలక పాత్ర పోషించిందని తెలిపారు.నెదర్లాండ్స్ %-% భారత్ మధ్య బంధాలు విడదీయలేనివని పేర్కొన్న ఎంపీ, ఆ ప్రాంతంలో పారిశ్రామిక విప్లవాన్ని సృష్టిస్తున్న ఎఫ్‌సీసీఐ సభ్యుల కృషి అభినందనీయమని కొనియాడారు. ఎఫ్‌సీసీఐ ద్వారా దేశ అభివృద్ధికి, దేశ రుణాన్ని తగ్గించే దిశగా చేపడుతున్న కార్యక్రమాలు గర్వకారణమన్నారు.దేశంలో కాలుష్యం, పర్యావరణ సమస్యలు పెరుగుతున్న నేపథ్యంలో పర్యావరణహిత ఉత్పత్తులకే ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. విశాఖ సంస్థ పర్యావరణ హితమైన బిల్డింగ్ మెటీరియల్, రూఫ్ సొల్యూషన్స్, సోలార్ రంగంలో అద్భుతాలు సృష్టిస్తోందని, సోలార్ టైల్స్ కు యూఎస్ పేటెంట్ లభించటం గర్వించదగ్గ విషయమని తెలిపారు.ఈ సందర్భంగా ఎంపీ గడ్డం వంశీకృష్ణను ఎఫ్‌సీసీఐ అధ్యక్షులు అడ్వకేట్ జస్బీర్ సింగ్, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ ప్రమోద్ అగర్వాల్ మెమెంటోతో సత్కరించారు.ఎఫ్‌సీసీఐ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ ప్రమోద్ అగర్వాల్ మాట్లాడుతూ, ఎఫ్‌సీసీఐ ఏర్పాటు చేసి 45 సంవత్సరాలు పూర్తవుతుండగా, ఈ ఏడాదితో భారత్ %-% నెదర్లాండ్స్ స్నేహానికి 75 ఏళ్లు పూర్తవుతున్నాయని తెలిపారు. భారత సంతతి వారిగా దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలనే లక్ష్యంతోనే ఈ కాన్ఫరెన్స్ నిర్వహించామని అన్నారు. పెట్టుబడుల పరంగా భారత్, ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రం ప్రధాన గమ్యస్థానంగా నిలిచిందన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఎంపీ గడ్డం వంశీకృష్ణ ప్యానెల్ డిస్కషన్‌లో పాల్గొని రాష్ట్ర ప్రభుత్వ పెట్టుబడి విధానాలను వివరించారు. అలాగే పర్యావరణహితంగా విశాఖ సంస్థ తీసుకువచ్చిన ఉత్పత్తులు అద్భుతమని ప్రశంసించారు.కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న సముద్రాల సాయి కిరణ్ మాట్లాడుతూ, తెలంగాణ బిడ్డగా ఎఫ్‌సీసీఐలో భాగస్వామ్యం కావడం గర్వంగా ఉందని, నెదర్లాండ్స్‌లో పారిశ్రామికవేత్తగా కొనసాగుతున్నప్పటికీ తెలంగాణ రాష్ట్రం పెట్టుబడులకు ఉత్తమ గమ్యస్థానంగా ఎదుగుతోందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం ద్వారా భారత్ %-% నెదర్లాండ్స్ మధ్య ఆర్థిక, పారిశ్రామిక సంబంధాలు మరింత బలోపేతం అవుతాయని పాల్గొన్నవారు అభిప్రాయపడ్డారు.

## పురిగిరి క్షత్రియ పెరిక రాష్ట్ర కార్యవర్గ లో నరెడ్ల శ్రీనివాస్ బత్తుల రమేష్



రామగిరి (పెద్దపెల్లి జిల్లా) డిసెంబర్ 19 అక్షరం న్యూస్:

పురిగిరి క్షత్రియ పెరిక కుల రాష్ట్ర కార్యవర్గంలో రామగిరి మండలానికి అధిక ప్రాధాన్యత లభించింది. మండలానికి గత 15 సంవత్సరాలుగా పురిగి క్షత్రియ పెరిక సంఘానికి చేసిన సేవలకు గుర్తించి తెలంగాణ రాష్ట్ర పెరిక కుల సంఘము రాష్ట్ర అధికార ప్రతినిధి, రాష్ట్ర సహాయ కార్యదర్శిగా రామగిరి మండలం సేంటినరీ కాలనీకి చెందిన బత్తుల రమేష్, నరెడ్ల శ్రీనివాస్ లను శుక్రవారం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు లక్కరుసు ప్రభాకర్, రాష్ట్ర అధ్యక్షులు యర్రం శెట్టి ముత్తయ్య ఏకగ్రీవంగా ఎన్నిక చేసి నియామక పత్రం అందజేయడం జరిగింది. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర, జిల్లా కార్యవర్గానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసి తమపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా కుల అభివృద్ధికి విశేష కృషి చేస్తానని బత్తుల రమేష్, నారెడ్ల శ్రీనివాస్ పేర్కొన్నారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా నియమితులైన శ్రీనివాస్ రమేష్ లను రామగిరి మండల క్షత్రియ పెరిక కుల సంఘ అధ్యక్షులు ఉగ్గే కుమార్, ప్రధాన కార్యదర్శి దొమ్మటి రవీందర్, కోశాధికారి కందుల సదయ సభ్యులు బుద్ధి ఉదయ్, దుండి రాజేందర్ , కోటే భీమయ్య సందేలా కుమార్, చింతం మహేందర్ శుభాకాంక్షలు తెలిపారు.

## రెండో సాధారణ ఎన్నికలు విజయవంతం

- జిల్లా పంచాయతీ అధికారిని కలిసిన సిబ్బంది



పెద్దపల్లి ప్రతినిధి డిసెంబర్ 19 అక్షరం న్యూస్

జిల్లాలో ఇటీవల నిర్వహించిన రెండో సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికలను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా విజయవంతంగా పూర్తి చేసిన సందర్భంగా, ఎంపీఓలు (%వీూాం%) మరియు పంచాయతీ కార్యదర్శులు కలిసి జిల్లా పంచాయతీ అధికారి శ్రీ వీరబుచ్చయ్య గారిని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎన్నికల నిర్వహణలో తమకు అందించిన మార్గదర్శకత్వం, సహకారం, సమర్థ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. పోలింగ్ ప్రక్రియను సజావుగా నిర్వహించడంలో గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు అధికారులు, సిబ్బంది సమన్వయంతో పని చేయడం అభినందనీయమని జిల్లా పంచాయతీ అధికారి తెలిపారు.ఎన్నికల విధుల్లో పాల్గొన్న ఎంపీఓలు, పంచాయతీ కార్యదర్శులు, ఇతర సిబ్బంది అందరికీ జిల్లా పంచాయతీ అధికారి ప్రత్యేక అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ప్రజాస్వామ్య ప్రక్రియల నిర్వహణలో ఇదే నిబద్ధతతో పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వివిధ మండలాల ఎంపీఓలు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## రామగుండం మండలంలో యూరియా బుకింగ్

# మొబైల్ యాప్ -రైతులు సద్వినియోగం చేసుకోండి

- **మండల వ్యవసాయ అధికారి కె. ప్రకాష్**

రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎరువుల సరఫరా జరగాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం యూరియా బుకింగ్ మొబైల్ యాప్‌ను ప్రవేశపెట్టిందని రామగుండం మండల వ్యవసాయ అధికారి కె. ప్రకాష్ తెలిపారు. రామగుండం మండల పరిధిలో ఈ యాప్ గురించి ఆయన వివరాలు వెల్లడించారు.వ్యవసాయంలో కృత్రిమ కొరత, అక్రమ నిల్వలు, బ్లాక్ మార్కెట్‌ను పూర్తిగా అరికట్టడమే లక్ష్యంగా ఈ యాప్‌ను రూపొందించారని చెప్పారు. యూరియా పంపిణీ పూర్తిగా పారదర్శకంగా జరిగేలా ఈ యాప్ ఉపయోగపడుతుందన్నారు. రైతులు వాట్సాప్ చానల్ ద్వారా కూడా యూరియా లభ్యత, ధరలు తదితర వివరాలను తెలుసుకునే అవకాశం ఉందని తెలిపారు.యూరియా కొనుగోలు ప్రక్రియను ఈ%-%పాస్ విధానంలో అమలు చేస్తామని, లబ్ధిదారుల ఆధార సంఖ్యతో సరఫరా జరుగుతుందని వివరించారు. రైతుల భూసార పరీక్షల ఆధారంగా అవసరమైన యూరియా మాత్రమే అందించడంతో దుర్వినియోగానికి అవకాశం ఉండదన్నారు. యూరియా సరఫరా వ్యవస్థను జాతీయ సమాచార కేంద్రం (ఎన్ఐసీ) ఆధ్వర్యంలో పర్యవేక్షిస్తున్నట్లు చెప్పారు.రాష్ట్రంలో ఇప్పటికే 10,000 యూరియా పాయింట్ల ద్వారా కేంద్రాలుగా పంపిణీ జరుగుతోందని, జిల్లాలు%-%మండలాలు%-%గ్రామాల వారీగా స్టాక్ సమాచారం యాప్‌లో అందుబాటులో ఉంటుందని తెలిపారు. రైతులు ముందుగా యూరియాను బుక్ చేసుకోవడం ద్వారా సమయానికి ఎరువులు పొందవచ్చన్నారు. బుకింగ్ చేసిన 24 గంటల్లోనే యూరియా సరఫరా చేయనున్నట్లు తెలిపారు.ఆధార్-మ్యాపింగ్ పూర్తి చేసిన రైతులకు 10 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను అందించనున్నట్లు, ప్రస్తుతం 4.5 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని పేర్కొన్నారు. ఒక్క రైతుకు ఒక విడతలో, పెద్ద రైతులకు విడతల వారీగా యూరియా సరఫరా జరుగుతుందని స్పష్టం చేశారు.రైతులు యూరియా అవసరాన్ని ముందుగానే అంచనా వేసుకుని యాప్ ద్వారా బుకింగ్ చేసుకోవాలని, ఎలాంటి ఇబ్బందులు ఎదురైతే సమీప వ్యవసాయ కార్యాలయాన్ని సంప్రదించాలని మండల వ్యవసాయ అధికారి కె. ప్రకాష్ సూచించారు.

## కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని పథకంగా

# మార్చి నిర్వీర్యం చేస్తే కుట్రను ప్రతి ఒక్కరు తిప్పికొట్టాలి




మహబూబాబాద్ /కేసముద్రం /డిసెంబర్ 19/అక్షరం న్యూస్ :-కేసముద్రం మున్సిపాలిటీ గాంధీ సెంటర్ లో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గోశాల వెంకన్న ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి వీబీ -జీ రామ్ జీ2025 పథకంగా మార్చడానికి నిరసిస్తూ బిల్లు ప్రతులు దగ్ధం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి. నాగయ్య పాల్గొని మాట్లాడుతూ కేంద్రం ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని పథకంగా మార్చి నిర్వీర్యం చేసే కుట్రను ప్రతి ఒక్కరూ తిప్పికొట్టాలని మహాత్మాగాంధీ పేరుతో ఉన్న నరేగా పేరును వీబీ-జీ-రామ్-జీ గా మార్చడాన్ని తప్పుబట్టారు. ఇలా చేయడం అంటే గాంధీని అవమానపర్చడమేనన్నారు. దాన్ని యధావిధిగా చట్ట రూపంలోనే ఉంచి నిధులను పెంచాలనీ, పేరును మార్చొద్దని డిమాండ్ చేశారు. ఆ చట్టం పరిరక్షణ కోసం ఐక్య పోరాటాలు చేస్తామని ప్రకటించారు.ఆ బిల్లును కేంద్ర ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.బీజేపీ నేతృత్వంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం స్థానంలో వికసిత్ భారత్ %-% రోజ్‌గార్ మరియు ఆజీవికా మిషన్ (గ్రామీణ్) బిల్లు-2025 (వీబీ-గ్రామ్‌జీ బిల్లు)ను తీసుకురావాలనే దుర్మార్గపు చర్యను ప్రతిఒక్కరూ ఖండించాలని పిలుపునిచ్చారు.మహాత్మా గాంధీ పేరును తొలగించి,దాని స్థానంలో జీ-రామ్-జీ అనే సంక్షిప్త నామాన్ని తీసుకురావడాన్ని వ్యతిరేకించారు.మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసే కుట్రను ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు.నరేగాను బలోపేతం చేయాలనీ, పనిదినాలను 200 రోజులకు పెంచాలని డిమాండ్ చేశారు. అసలు చట్టంలోని నిబంధనలను నీరుగార్చడానికి దాని ద్వారా హామీ ఇవ్వబడిన పని హక్కును పరిమితం చేయడాన్ని ఎత్తిచూపారు. మోసపూరిత బిల్లును తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఎంజీఎన్‌ఆర్ఈజీఏ అనేది వామపక్ష పార్టీల పోరాటాలు, అప్పటి యూపీఏ ప్రభుత్వంపై ఒత్తిడితో వచ్చిందని గుర్తుచేశారు.వ్యవసాయ పనులు లేనప్పుడు, కరువుల వంటి ప్రకృతి వైపరీత్యాల సమయంలో కూలీలకు ఎంతో ఇతోధికంగా అండగా నిలిచిందనీ,గ్రామీణ ప్రజల జీవన ప్రమాణాలు పెరగడంలో కీలక పాత్రపోషించిందని గుర్తుచేశారు.డిమాండ్‌ను తీర్చడానికి బడ్జెట్ కేటాయింపులను పెంచడం తప్పనిసరి అనీ,అయితే, కేంద్ర ప్రభుత్వం 90 శాతం ఉన్న తన వాటాను 60 శాతానికి కుదించడం అంటే చట్టాన్ని నిర్వీర్యం చేయడమేనని విమర్శించారు.ఓవైపు రాష్ట్ర ప్రభుత్వాల ఆర్థిక వనరులను దెబ్బతీస్తూ 40 శాతం నిధులను రాష్ట్ర ప్రభుత్వాలే భరించాలని కేంద్రం ముసాయిదా బిల్లులో పెట్టడం దుర్మార్గమన్నారు.పనిదినాలు పెంచుతామని కేంద్రం చెప్పిన దాంట్లో చిత్తశుద్ధి లేదన్నారు. కేంద్రం నిబంధనలతో కోట్లాది మంది తమ ఉపాధిని కోల్పోయే ప్రమాదం ఉందని ఎత్తిచూపారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మార్తినేని పాపారావు ,మండల కమిటీ సభ్యులు చాగంటి కిషన్, నీరుటి జలంధర్, జల్లే జయరాజ్, మోడెం వెంకటేశ్వర్లు అల్పుగొండ సావిత్ర, సోమరపు ఎల్లయ్య, గుగులోతు కేశ్యా నాయక్ , తులసి ముగ్గ శేఖర్,వెంకన్న, పుట్ట ముత్తయ్య,ముద్రకొల శ్రీను,సారయ్య,జాన్పాటి జ్యోతి, పొన్నాల జ్యోతి, బుద్ధారపు నర్సమ్మ, తదితరులు పాల్గొన్నారు.



# బిజెపి సర్పంచ్‌లను సన్మానించిన జిల్లా అధ్యక్షులు, పార్లమెంట్ కన్వీనర్



కరీంనగర్/హుజురాబాద్/డిసెంబర్ 19/అక్షరం న్యూస్:

హుజురాబాద్ నియోజకవర్గంలో గెలిచిన సర్పంచులను శుక్రవారం రోజున బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి , పార్లమెంట్ కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావు లు అభినందించి సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రం ఇస్తున్న నిధులతోనే గ్రామాల అభివృద్ధి జరుగుతుందని ప్రజలంతా బలంగా విశ్వసించడంతోనే మొదటి, రెండో, మూడో విడత ఎన్నికల ఫలితాల్లో బిజెపి బలపరిచిన అభ్యర్థులు ఘన విజయం సాధించారన్నారు. మోడీ ప్రభుత్వం పల్లెల అభివృద్ధికి కట్టుబడి ఉందని, ఆ దిశగానే 2014 లో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం ఇన్నేళ్లుగా గ్రామాల అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలు చేపట్టిందన్నారు. గత పది సంవత్సరాలుగా మోడీ ప్రభుత్వం చేపట్టిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలతోనే గ్రామాల ముఖచిత్రం మారిందని తెలిపారు. గత బిఆర్ఎస్, నేటి కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధిని నిర్లక్ష్యం చేశాయన్నారు. నాటి కెసిఆర్ సర్కార్ సర్పంచుల జీవితాలతో చెలగాటమాడిందని, ఎంతోమంది సర్పంచులు ఆత్మహత్యలు చేసుకునే దయనీయ పరిస్థితి బిఆర్ఎస్ పాలనలో నే వచ్చిందన్నారు. సర్పంచులను ఆదుకుంటామని, గ్రామాలను అభివృద్ధి చేస్తామని ఊదరగొట్టి, మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్లుగా గ్రామాల కోసం చేసిందేమీలేదన్నారు. గ్రామాల అభివృద్ధి కోసం ఒక్క రూపాయి కూడా ఇవ్వకుండా పంచాయతీలను నిర్వీర్యం చేసిన ఘనత కాంగ్రెస్ సర్కార్ కి దక్కుతుందన్నారు. గ్రామాల అభివృద్ధి ,పంచాయతీ వ్యవస్థను చక్కదిద్దే ఆలోచన కాంగ్రెస్ కి లేదన్నారు. గ్రామాల అభివృద్ధి బీజేపీతోనే సాధ్యమవుతుందని, ఆ దిశగా బిజెపి సర్పంచ్ లు గెలుపొందిన గ్రామాలను మరింత అభివృద్ధి చేయాలనే సంకల్పంతో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఉన్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి సర్పంచులు రాగం శ్రీనివాస్, వలిగే కళ్యాణి, ఉప్పు మహేష్, దాట్ల వీరస్వామి, బైరెడ్డి వెంకటరమణారెడ్డి, ముషం సంగీత , మంతెన సుమలత, ఉప సర్పంచ్లు దొంతర వీణ రమేష్ యాదవ్, లింగమూర్తి, చెట్ల అనిత, పూరీల కుమార్ మరియు బిజెపి వార్డు మెంబర్లు బిజెపి నాయకులు పుప్పాల రఘు, చిన్న మాధవి నరసింహారాజు, ఆకుల రాజేందర్, వినుకొండ నాగేశ్వర్ రెడ్డి, గుర్రాల వెంకటరెడ్డి, గుజ్జ శ్రీనివాస్, సంపెల్లి సంపత్ రావు, కొలకాని రాజు, బచ్చు శివన్న, కైలాస కోటి గణేష్, సిరియాల విజయ్, గాండ్ల శ్రీనివాస్, పుల్లూరు ఈశ్వర్, కొల్లూరి రాకేష్, కనబోయిన సమ్మయ్య, ఐలయ్య, రాజ్ కుమార్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అగ్ని వీర్ భారత సైనికులకు సన్మానం



మహబూబాబాద్ /కేసముద్రం /డిసెంబర్ 19/అక్షరం న్యూస్ :-

ం మండలం ఉప్పరపల్లి గ్రామానికి చెందిన నాగరాజు ప్రదీప్,ప్రవీణ్ లు భారత సైనిక దళంలో అగ్ని వీర్ కు ఎంపిక కబడి శిక్షణ పూర్తి చేసుకుని జనవరి రెండున జమ్మూ కాశ్మీర్ లడక్ లో మొదటిసారిగా విధులు నిర్వర్తించడానికి వెళు న్న సందర్భంగా కేసముద్రం లయన్స్ క్లబ్ నుండి క్లబ్ కోశాధికారి రాపోలు శ్రీనివాస్ అధ్యక్షతన వీరిద్దరిని సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఏర్పుల కుమారస్వామి మాట్లాడుతూ గ్రామంలో యువకులు వీరిని ఆదర్శంగా తీసుకొని సన్మార్గంలో నడవాలని నేటి యువత మత్తు పానీయాలకు ఆన్లైన్ బెట్టింగ్ గేమ్ లకు డ్రగ్స్ కు అలవాటు పడి వారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని అందువలన గ్రామంలో మొదటగా దృష్టి యువతపైనే పెట్టి వీటన్నిటిని నిర్మూలించేందుకు కృషి చేస్తానని,ఆర్మీలో చేరిన యువకులు మరిన్ని ఉన్నత పదవులు పొందాలని ఆశించారు.ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ చార్టెడ్ ప్రెసిడెంట్ పాస్ జెడ్ సి ఎర్నం శ్రీరాములు, ప్రెసిడెంట్ బోగోజు నాగేశ్వర చారి,కరివేదుల కృష్ణారెడ్డి,చింత కర్ణాకర్, పరంకుశం శ్రీహరి,రుద్ర శ్రీకాంత్, ఉప్పరపల్లి ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## పథకాల పేరు మార్పిడితో పేదలపై పెను భారం

- **సిపిఐ జిల్లా కార్యదర్శి తోట.**




మంగపేట/నాగారం వెంకటాపురం/డిసెంబర్ 19/ అక్షరం న్యూస్:

కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో కొనసాగుతున్న పథ కాల పేర్లను మార్చడం వల్ల పేదలపై పెనుబారం పడుతుందని సిపిఐ పార్టీ ములుగు జిల్లా కార్యదర్శి తోట మల్లికార్జున రావు అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం శు క్రవారం పార్ల మెంటులో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పేరును పూజ్య బాపు గ్రామీణ రోజ్ గార్ యోజనగా పేరు మార్చుతూ తీసు కున్న నిర్ణయాన్ని తప్పు బట్టారు.అధికారంలో ఉన్న పార్టీలు అమలులో ఉన్న పథకాల పేర్లను వారి ఇష్టానుసారంగా మార్చడం వల్ల కార్మిక చట్టాలు నిర్వీర్యం అవుతున్నాయని అన్నారు. చట్టాలను పరిరక్షిస్తూ కార్మికులకు నష్టం వాటిల్ల కుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. కేంద్రం లోని బిజెపి ప్రభుత్వం ధనికులకు,పెట్టు బడిదారులకు లాభ దాయకంగా వ్యవహరి స్తోందని విమర్శించారు.కూలీలకు కనీస వేతనం, పని దినాల పెంపు,పని ప్రదేశంలో కల్పించే వసతి సదుపాయాల సౌకర్యాలను వెల్లడించ కుండా బిల్లును ప్రవేశ పెట్టడం సరికాదన్నారు. కార్మి కులకు నష్టం జరిగే విధంగా వ్యవహరిస్తే ఉద్యమాన్ని చేప డతామని బిజెపి ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో విద్యార్థులు క్యాన్సర్ పై అవగాహన



పెద్దపల్లి టౌన్ డిసెంబర్ 19 అక్షరం న్యూస్

పెద్దకల్వాల గ్రామంలో కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమం ప్రాథమికోన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ప్రధాన అతిథిగా డా. కే.మమత వైద్య అధికారి రాఘవాపూర్ హాజరై గ్రామ ప్రజలకు క్యాన్సర్‌పై విస్తృత అవగాహన కల్పించారు ఈ సందర్భంగా డా. మమత మాట్లాడుతూ క్యాన్సర్ అనేది భయపడాల్సిన వ్యాధి కాదని ముందస్తు గుర్తింపు ఎర్లీ డిటెక్షన్ మరియు నియమిత వైద్య పరీక్షలు ద్వారా దీనిని పూర్తిగా నియంత్రించవచ్చని తెలిపారు. ముఖ్యంగా పొగాకు వినియోగం, మద్యపానం వంటి అలవాట్లు క్యాన్సర్‌కు ప్రధాన కారణాలని పేర్కొన్నారు అలాగే ఆరోగ్యకరమైన ఆహారం, క్రమమైన వ్యాయామం, శుభ్రమైన జీవనశైలి పాటించడం ద్వారా క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించవచ్చని ఆమె సూచించారు. మహిళలు, పురుషులు ఇద్దరూ అవసరమైన వైద్య పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవాలని కోరారు కళాశాల ప్రిన్సిపాల్ నీతా రెడ్డీ ఎన్ఎస్ఎస్ లక్ష్యం నాట్ మీ బట్ యు ” అని గుర్తు చేస్తూ, సమాజ సేవలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల పాత్ర ఎంతో ముఖ్యమని తెలిపారు. గ్రామ ప్రజల ఆరోగ్య పరిరక్షణలో ఇలాంటి అవగాహన కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు ఈ కార్యక్రమంలో అధ్యాపకులు వెంకన్న బాబు సంజీవ్ సంతోషా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, గ్రామ పెద్దలు మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు



## కాంగ్రెస్ పార్టీ నాయకుడు పసుంగాలపాటి రవి ని పరామర్శించిన.టిపిసిసి ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ డిసెంబర్ 19/ వైరా (అక్షరం న్యూస్ )

వైరా మున్సిపాలిటీ పరిధిలోని 19వ వార్డు లాలా పురం గ్రామం నందు బి ఆర్ఎస్ పార్టీ నాయకుల చేతిలో దాడికి గురికాబడ్డ కాంగ్రెస్ పార్టీ నాయకుడు పసుంగాలపాటి రవిని టిపిసిసి ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావుతెలంగానణా రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ చైర్మన్ బొర్రా రాజశేఖర్, వైరా మున్సిపాలిటీ మాజీ చైర్మన్ సూతకాని జైపాల్, లు పరామర్శించారు.. ఇటువంటి దాడులకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు బయపడాల్సిన అవసరం లేనేలేదని.. వైరా శాసన సభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ బాధితుని తో ఫోన్ లో పరామర్శించి ధైర్యం చెప్పారు.. చట్టపరమైన చర్యలు వారికి తప్పవని.. కేవలం వారు ఉనికి కోసమే ఇటువంటి అనుచిత దాడులకు పాల్పడుతున్నారని ఆయన పేర్కొన్నారు.. కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్ల సంతోష్, మిట్టపల్లి నాగి, కట్ల నాగరాజు, ధర్నా రాజశేఖర్, రేచర్ల రాముడు, రేచర్ల సత్యం, రహీం చేపల సొసైటీ చైర్మన్ రహీం, పరస రవి, బండారు తిరుపతిరావు కొల్లి రమేష్, కొల్లి రమేష్చింతనపు ప్రసాద్, మోదుగు వెంకటి, పాసములపాటి రమేష్, ఎస్కే కాసిం, నామ శ్రీనివాసరావు, బాలమర్తి నాగేశ్వరరావు, మెరుగు నాగరాజు, ఏం రామారావు, తేలూరి వీరయ్య, తదితరులు పాల్గొన్నారు.

## అత్యధిక కేసుల పరిష్కారం కోసం కృషి చేయండి...

**జాతీయ లోక్ అదాలత్ పై కోర్ట్ కానిస్టేబుల్స్ తో సమీక్ష సమావేశం..**

**జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం. రాజేందర్...**



భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / డిసెంబర్ 19/ అక్షరం న్యూస్ -

డిసెంబర్ 21వ తారీకున జరగనున్న జాతీయ లోక్అదాలత్ ను విజయవంతం చేయాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ మీటింగ్ హాలులో కోర్ట్ కానిస్టేబుల్స్ లతో జరిగిన సమీక్ష సమావేశంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం. రాజేందర్ అన్నారు. రాజీకాదగిన పెండింగ్ క్రిమినల్ కేసులు మరియు ఇ -పిటి కేసుల వివరాలను ఠాణాల వారిగ అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ కేసుల పరిష్కారానికి అందరు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. ఈ సారి జరిగే జాతీయ లోక్ అదాలత్ లో అత్యధిక కేసులను పరిష్కరించడం ద్వారా జిల్లాను ఉన్నత స్థానంలో తీసుకురావడం కోసం పోలీస్ అధికారులు కృషి చేయాలని తెలిపారు. కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ ఎం. రాజమల్లు, కోర్టు కానిస్టేబుల్స్, రామిశెట్టి రమేష్ పాల్గొన్నారు.

## మానవ ప్రమేయం లేకుండా పరకామణి లెక్కింపు

**ఎఐతో పాటు, ఆధునిక యంత్రాలు వినియోగం**

**టిటిడికి హైకోర్టు కీలక ఆదేశాలు**

అమరావతి,డిసెంబర్19 తిరుమల శ్రీవారి ఆలయ పరకామణి కానుకల లెక్కింపుపై ఏపీ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. లెక్కింపులో మానవ ప్రమేయాన్ని తగ్గించాలని టిటిడిని హైకోర్టు ఆదేశించింది. ఏఐ, అత్యాధునిక యంత్రాలను వినియోగించాలని సూచించింది. దొంగతనాలను అరికట్టేందుకు రెండు దశల్లో సంస్కరణలు చేపట్టాలని.. తక్షణ, శాశ్వత ప్రణాళికలు రూపొందించాలని స్పష్టం చేసింది. హుండీ సీలింగ్, రవాణా, లెక్కింపులో భద్రతా చర్యలపై రెండు వారాల్లో నివేదిక ఇవ్వాలని హైకోర్టు ఆదేశించింది. కానుకలను వర్గీకరించడంతో పాటు విదేశీ కరెన్సీని గుర్తించేందుకు ఏఐని ఉపయోగించాలని సూచించింది. విలువైన లోహాలను వేరు చేసే అత్యాధునిక వ్యవస్థను ఏర్పాటు చేయాలని పేర్కొంది. దీనిపై 8 వారాల్లోపు ముసాయిదా రూపొందించి సమర్పించాలని ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది. కానుల లెక్కింపు పక్రియను సమూలంగా ప్రక్షాళించాలని ధర్మాసనం ఆదేశించింది. పరకామణిలో చోరీకి సంబంధించి శుక్రవారం హైకోర్టులో విచారణ జరిగింది. ఈ విచారణ సందర్భంగా టీటీడీకి హైకోర్టు ముఖ్య సూచనలు చేసింది. దొంగతనాలను అరికట్టేందుకు రెండు దశలలో సంస్కరణలు చేపట్టాలని సూచించింది. కానుకల లెక్కింపులో మానవ ప్రమేయాన్ని తగ్గించి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), అత్యాధునిక యంత్రాలను వినియోగించాలని టీటీడీకి స్పష్టీకరించింది. ఇందుకోసం తక్షణ, శాశ్వత ప్రణాళికలు రూపొందించాలని టీటీడీకి ఆదేశించింది. హుండీ సీలింగ్, రవాణా, లెక్కింపు విషయంలో తక్షణం చేపట్టాల్సిన భద్రతా చర్యలపై రెండు వారాల్లో నివేదిక సమర్పించాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేయడంతో పాటు ఇరువురు న్యాయవాదులకు సూచించింది.

# తెలంగాణ నుంచి గల్ఫ్ కు 50వేల మంది కార్మికులు..

- 2020-25లో దేశవ్యాప్తంగా 21 లక్షలకుపైగా ఎమిగ్రేషన్ క్లియరెన్సులు
- యూఏఈ, సౌదీ అరేబియాలే రాష్ట్ర కార్మికుల ప్రధాన గమ్యస్థానాలు..
- వాయు కాలుష్య మరణాలపై స్పష్టమైన ఆధారాలు లేవన్న కేంద్రం...
- ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి ప్రశ్నలకు లిఖితపూర్వక సమాధానాలు ఇచ్చిన కేంద్ర మంత్రులు..



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ డిసెంబర్ 19 ( అక్షరం న్యూస్)

న్యూ ఢిల్లీ: విదేశీ ఉపాధి కోసం గల్ఫ్ దేశాలకు వెళ్లే కార్మికుల్లో తెలంగాణ కీలకంగా ఉన్నట్లు కేంద్ర ప్రభుత్వ గణాంకాలు వెల్లడించాయి. 2020 నుంచి 2025 డిసెంబర్ 9 వరకూ తెలంగాణ నుంచి మొత్తం 49,879 ఎమిగ్రేషన్ క్లియరెన్స్లు (%జుజ%లు) జారీ అయ్యాయని కేంద్రం లోక్‌సభలో తెలిపింది. ఈ అంశాన్ని పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి గురువారం లేవనెత్తారు. దీనికి కేంద్ర విదేశాంగ శాఖ సహాయ మంత్రి కీర్తి వర్ధన్ సింగ్ లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. దేశంలో వాయు కాలుష్యం మరణాలకు సంబంధించి అడిగిన మరో ప్రశ్నకు కేంద్ర ఆరోగ్య శాఖ సహాయ మంత్రి సమాధానం తెలిపారు.

తెలంగాణ నుంచి విదేశాల్లో ఉన్న వలస కార్మికుల సంఖ్య ఇలా..తెలంగాణ నుంచి అత్యధికంగా యూఏఈ 18,585 మంది కార్మికులు ఉన్నట్లు కేంద్ర విదేశాంగ శాఖ సహాయ మంత్రి తెలిపారు. ఆ తర్వాత సౌదీ అరేబియాలో (11,081), ఒమాన్ (5,910), ఖతార్ (5,304), కువైట్ (4,274) దేశాలు ఉన్నాట్లు పేర్కొన్నారు. ప్రధానంగా నిర్మాణ, సేవారంగాలు, పారిశుధ్య, రవాణా రంగాల్లో ఉపాధి అవకాశాలు ఎక్కువగా ఉండటమే ఇందుకు కారణమని కేంద్రం వివరించింది. వలస కార్మికుల్లో పురుషులే అధికంగా ఉన్నారని, మహిళల సంఖ్య పరిమితంగానే ఉందని తెలిపారు. కార్మికుల భద్రత, హక్కుల పరిరక్షణకు దౌత్య కార్యాలయాల ద్వారా పరిరక్షణ..విదేశీ ఉపాధికి వెళ్లే తెలంగాణ కార్మికుల భద్రత, హక్కుల పరిరక్షణ కోసం ఇ-మైగ్రేట్ పోర్టల్, భారత దౌత్య కార్యాలయాల హెల్ప్‌లైన్లు, ప్రవాసీ భారతీయ సహాయ కేంద్రాలు పనిచేస్తున్నాయని కేంద్రం పేర్కొంది. విదేశాలకు వెళ్లే ముందు అవగాహన శిక్షణ, ఒప్పందాల పరిశీలన, బీమా సదుపాయాలు కల్పిస్తున్నట్లు కేంద్ర మంత్రి తెలిపారు. దేశంలో వాయు కాలుష్య మరణాలకు సంబంధించి.. ప్రజారోగ్యానికి సంబంధించి దేశంలో వాయు కాలుష్య తీవ్రత, మరణాల గురించి ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి అడిగిన మరో ప్రశ్నకు కేంద్ర ఆరోగ్య శాఖ సహాయ మంత్రి ప్రతాప్ రావ్ జాదవ్ సమాధానం ఇచ్చారు. దేశంలో వాయు కాలుష్యం ( పిఎం2.5) వల్లే మరణాలు సంభవిస్తున్నాయని నిర్ధారించే స్పష్టమైన, తుది ఆధారాలు లేవని కేంద్ర ఆరోగ్య శాఖ స్పష్టం చేసింది. గాలి కాలుష్యం ఆరోగ్యంపై ప్రభావం చూపే అంశాల్లో ఒకటేనని, అయితే ఆహారపు అలవాట్లు, వృత్తి సంబంధిత పరిస్థితులు, సామాజిక%-%ఆర్థిక స్థితి, వైద్య చరిత్ర, రోగనిరోధక శక్తి, వారసత్వ లక్షణాలు వంటి పలు అంశాల సమ్మేళనంతోనే వ్యాధులు, మరణాలు సంభవిస్తాయని వివరించారు.

# అక్రమ ఓట్ల ఏరివేతే లక్ష్యం..

- ఓటర్ల జాబితా ప్రక్షాళనతోనే ప్రజాస్వామ్యానికి రక్షణ...
- ఈవీఎంలపై విపక్షాల ఏడుపులు మానుకోవాలి..
- ఖమ్మం జిల్లా బిజెపి సమావేశంలో జిల్లా ఇన్చార్జి బద్దం మహిపాల్ రెడ్డి ధ్వజం..

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ డిసెంబర్ 19( అక్షరం న్యూస్)

ఓటర్ల జాబితాలో పేరుకుపోయిన అక్రమ ఓట్లను తొలగించి, పారదర్శకమైన ప్రజాస్వామ్య వ్యవస్థను నిర్మించడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం పనిచేస్తోందని బిజెపి జిల్లా ఇన్చార్జి బద్దం మహిపాల్ రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం ఖమ్మం నగరంలోని బిజెపి జిల్లా కార్యాలయంలో బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించిన జిల్లా పదాధికారుల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రతిపక్షాలు ఎన్నికల సంస్కరణలపై చేస్తున్న అసత్య ప్రచారాలను ఆయన తీవ్రంగా ఖండించారు. ఓటర్ల జాబితా సవరణ అనేది రాజ్యాంగబద్ధమైన ప్రక్రియ అని, దీనిపై ప్రజల్లో అపోహలు సృష్టించడం విపక్షాల దివాళాకోరు రాజకీయాలకు నిదర్శనమని మండిపడ్డారు.

### కాంగ్రెస్ హయాంలో లేని అభ్యంతరాలు ఇప్పుడెందుకు?

గతంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు అనేకసార్లు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ నిర్వహించారని మహిపాల్ రెడ్డి గుర్తు చేశారు. నెహ్రూ నుంచి మన్మోహన్ సింగ్ వరకు అందరూ ప్రధానులుగా ఉన్న సమయంలో ఈ ప్రక్రియ జరిగిందని, అప్పుడు లేని అభ్యంతరాలు ఇప్పుడు నరేంద్ర మోదీ ప్రభుత్వం చేపడితే ఎందుకు వస్తున్నాయని ఆయన ప్రశ్నించారు. ముఖ్యంగా 2010లో కాంగ్రెస్ హయాంలోనే రిటర్నింగ్ అధికారుల నుంచి ఓట్ల తొలగింపు అధికారాన్ని తొలగించడం వల్ల జాబితా కలుషితమైందని ఆరోపించారు. చనిపోయిన వారు, ఇతర ప్రాంతాలకు బదిలీ అయిన వారి పేర్లు అలాగే ఉండటం వల్ల దొంగ ఓట్లకు ఆస్కారం ఏర్పడిందని, దీనిని సరిదిద్దేందుకే 2025లో మళ్ళీ ఈ భారీ ప్రక్షాళన చేపడుతున్నట్లు వివరించారు.




### దేశ భద్రతతో చెలగాటం వద్దు..

బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు.. ఓటర్ల జాబితాలో విదేశీ చొరబాటుదారులు చోటు సంపాదించడం దేశ భద్రతకే ముప్పు అని బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు హెచ్చరించారు. మన దేశ ప్రధానిని, ముఖ్యమంత్రులను నిర్ణయించే శక్తి చొరబాటుదారుల చేతుల్లోకి వెళ్లడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమేనన్నారు. పశ్చిమ బెంగాల్ వంటి రాష్ట్రాల్లో కేవలం ఓటు బ్యాంకు రాజకీయాల కోసం ఫెన్సింగ్ వేయనివ్వకుండా విపక్షాలు దేశ ప్రయోజనాలను పణంగా పెడుతున్నాయని దుయ్యబట్టారు. హర్యానా ఓట్లపై రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు కేవలం రాజకీయ లబ్ధి కోసమేనని, ఓటమి భయంతోనే వారు ఇలాంటి "అణు బాంబు" కథనాలు సృష్టిస్తున్నారని ఎద్దేవా చేశారు.

### ఈవీఎంలపై ద్వంద్వ ప్రమాణాలు..

ఎన్నికల్లో ఓడిపోతే ఈవీఎంలను, ఓటర్ల జాబితాలను నిందించడం ప్రతిపక్షాలకు పరిపాటిగా మారిందని నెల్లూరి కోటేశ్వరరావు విమర్శించారు. 1989లో కాంగ్రెస్ హయాంలోనే ప్రవేశపెట్టిన ఈవీఎంల ద్వారా వారు గెలిచినప్పుడు మౌనంగా ఉండి, బిజెపి గెలిచినప్పుడు మాత్రం ఏడుపులు మొదలుపెట్టడం వారి ద్వంద్వ వైఖరికి సాక్ష్యమన్నారు. ఎన్నికల సంఘం ఒక స్వతంత్ర సంస్థ అని, దాని స్వయంప్రతిపత్తిని దెబ్బతీసేలా ప్రవర్తించడం తగదని హితవు పలికారు.

### కార్యకర్తలే పార్టీకి బలగం..

గత 11 ఏళ్లలో నరేంద్ర మోదీ ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం అద్భుతమైన పథకాలను అమలు చేసిందని, గ్యాస్, తాగునీరు, ఉచిత బియ్యం, వైద్య సదుపాయాలను ప్రతి ఇంటికీ చేరవేసిందని కొనియాడారు. మౌలిక సదుపాయాల కల్పనలో భారత్ ప్రపంచంలోనే అగ్రస్థానంలో నిలుస్తోందని చెప్పారు. కార్యకర్తలు కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, అలాగే ఓటర్ల జాబితాలో జరిగే తప్పులను సరిదిద్దేలా క్షేత్రస్థాయిలో అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. ప్రజా మద్దతు బిజెపి వైపే ఉందని, రాబోయే రోజుల్లో పార్టీని మరింత బలోపేతం చేయాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి దేవకి వాసుదేవరావు, నల్గొండ జిల్లా ఇంచార్జ్ సన్నీ ఉదయ ప్రతాప్, జిల్లా ప్రధాన కార్యదర్శిలు గుత్తా వెంకటేశ్వరరావు, నాయుడు రాఘవరావు, నల్లగట్టు ప్రవీణ్ కుమార్, సుదర్శన్ మిశ్రా, భానోత్ రవి, నకిరేకంటి వీరభద్రం, వీరవెల్లి రాజేష్, రజినీ రెడ్డి, నెల్లూరి బెనర్జీ, కందుల శ్రీకృష్ణ, బోయినపల్లి సురేష్, సీనియర్ నాయకులు మందడపు సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.







## మినరల్ వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేయడం అభినందనీయం



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)డిసెంబరు 19:

మండలంలోని ఖిలాషాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు రక్షిత మంచినీరు అందించడానికి పాఠశాలలో 1970-71 సంవత్సరం పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం అభినందనీయమని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు భారత రవీందర్ అన్నారు. ఖిలాషాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు రక్షిత మంచినీరు అందించాలనే లక్ష్యంతో 1970-71 విద్యా సంవత్సరం పదవ తరగతి పూర్వ విద్యార్థులు తాము చదువుకున్న పాఠశాలను మర్చిపోకుండ రూ.50 వేల ఖర్చుతో శుక్రవారం మినరల్ వాటర్ ప్లాంట్ను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పేర్వారం గంగాధర్, పెండ్లి మల్లారెడ్డి, బుంగాని ఉప్పలయ్య, పాపయ్య, రాములు, సత్యనారయణ, కృష్ణప్రసాద్, వెంకటేశ్వర్లు. రహమాన్ బేగ్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అధ్యక్షురాలు బూరుగు లావణ్య, ఉనధ్యాయులు పాల్గొన్నారు.

## రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు

# మట్టా దయానంద్‌ని కలిసిన నూతన సర్పంచులు..

- **శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర నాయకులు మట్టా దయానంద్**

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ డిసెంబర్ 19 తల్లాడ (అక్షరం న్యూస్)



రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు మట్టా దయానంద్ ని సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి క్యాంప్ కార్యాలయంలో బుధవారం నందు తల్లాడ మండలంలో





నూతనంగా ఎంపికైన సర్పంచులు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు జక్కంపూడి కిషోర్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ దివెల కృష్ణయ్య, జిల్లా కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు అనిల్ చౌదరిమాజీ సర్పంచి ఓబుల



సీతారామరెడ్డి తో కలిసి మర్యాదపూర్వక కలిశారు. ఈ సందర్భంగా నూతనంగా గెలిచిన సర్పంచ్ లకు రాష్ట్ర నాయకులు మట్టా దయానంద్ శుభాకాంక్షలు తెలిపి శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో కొత్త

వెంకటగిరి గ్రామ సర్పంచ్ దివెల వెంకటేశ్వరరావు, పాత మిట్టపల్లి గ్రామ సర్పంచ్ పోట్రు స్వప్న, నూతనకల్ గ్రామ సర్పంచ్ తేలపుట్ల శ్రీదేవి, బిల్లుపాడు గ్రామ సర్పంచ్ ఎన్నిక కృష్ణవేణి, రామచంద్రపురం గ్రామ



సర్పంచ్ తోట రామారావు, లక్ష్మీపురం గ్రామ సర్పంచ్ ఇనపనూరి అచ్చమ్మ,మంత్రి పొంగలిడి శ్రీనివాస్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గణేష్ రవి,పోట్రు శరత్, బండి బారసారి,తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలను మెప్పించేవిధంగా మన పాలన సాగాలి...





- **నిస్వార్థమైన సేవ, పారదర్శక పాలన అందించాలి...**
- **సమస్యల పరిష్కారమే ప్రథమ ఎజెండా...**
- **ఒంటరి పోరులో అనూహ్య విజయాలు...**
- **వచ్చేవి ఏ ఎన్నికలైనా సిపిఐదే పై చేయి...**
- **స్థానిక నాయకుల తీరుతోనే పొత్తు చెడింది....**
- **సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని.**



భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / డిసెంబర్ 19 / అక్షరం న్యూస్ - : గ్రామ పంచాయితీ ఎన్నికల్లో సిపిఐ అజేయ శక్తిగా నిలిచిందని, అవాకులు చెవాకులు పేలిన వారి నోళ్లు ఒక్క సారిగా మూతపడ్డాయని, గెలిచిన సిపిఐ సర్పంచ్లు, వార్డు సభ్యులు నిస్వార్ధంగా, పారదర్శకంగా ప్రజారంజక పాలన అందించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎంఎల్ఏ కూనంనేని సాంబశివరావు అన్నారు. నూతనంగా గెలుపొందిన సర్పంచ్లు, వార్డుసభ్యుల అభినందన సభ శుక్రవారం స్థానిక కొత్తగూడెం క్లబ్ లో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యాతిథిగా విచ్చేసిన కూనంనేని మాట్లాడుతూ గెలిచిన సిపిఐ అభ్యర్థులు ఆయా గ్రామ పంచాయితీల్లోని గ్రామాల అభివృద్ధికి నిరంతరం కృషి చేయాలని, ప్రజా సమస్యల పరిష్కారమే ప్రథమ ఎజెండాగా ఉండాలని సూచించారు. పోటా పోటీగా ఒంటరి పోరుకు దిగిన సిపిఐ జిల్లా వ్యాప్తంగా 47 సర్పంచ్స్థానాలను మంచి మెజార్టీతో గెలుచుకుందని, అదే విధంగా 57 ఉపసర్పంచ్ పదవులు దక్కించుకోగా, 432 వార్డుల్లో ఎర్రజెండా రెపరెపలాడుతోందన్నారు. మేజర్ గ్రామ పంచాయితీలను సైతం సిపిఐ ఖాతాలో వడ్డాయని తెలిపారు. తాము కాకలు తీరిని రాజకీయ పండితులం అని చెప్పుకునే వారి ప్రాంతాల్లో కూడా సిపిఐ దూసుకుపోయిందని, కొత్తగూడెం నియోజకవర్గంలో కాంగ్రెస్ కంటే సిపిఐకి అత్యధిక ఓట్లు పోలయ్యాయని చెప్పారు. ముగిసిన ఎన్నికల్లో సిపిఐకి కాంగ్రెస్ పార్టీ కనీసం మద్దతు తెలపలేదని, కానీ సిపిఐ స్నేహధర్మాన్ని పాటిస్తూ గతంలో కాంగ్రెస్ నర్పంచ్లు ఉన్న స్థానాల్లో తాము పోటికి నిలుపలేదని చెప్పారు. అయినప్పటికీ కాంగ్రెస్ నేతలు వ్యక్తిగత దూషణలకు దిగితూ దిగజారుడు రాజకీయాలు చేశారని, విలువలతో కూడుకున్న రాజకీయాలు, క్రమశిక్షణతో ఉన్న తాము తప్పిదాలకు తావివ్వలేదని చెప్పారు. కొందరు సిపిఐది ఏముందిలే, గత అసెంబ్లీ ఎన్నికల్లో తామే గెలిపించాం, వాళ్లకు అంత సీన్ లేదంటూ అవాకులు చెవాకులు పేలారని, కానీ దిమ్మదిరిగే ఫలితాలు సొంత కావడంతో ఇప్పుడు వారు ఎక్కడున్నారో కూడా అంతు చిక్కడం లేదని యద్దేవా చేశారు. ఇప్పటికైనా మాటలు జారడం మానుకుని స్నేహ బంధాన్ని నిలుపుకుంటే మంచిదని హితవు పలికారు. త్వరలో జెడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికలు జరగబోతున్నాయని, ఆ తర్వాత మున్సిపాలిటీ, కార్పోరేషన్ ఎన్నికలు జరుగుతాయని చెప్పారు. ఏ ఎన్నికలు వచ్చినా సిపిఐ దే పై చేయని, ఆ నాటి రాజకీయ పరిస్థితులు, ఆయా పార్టీల రాష్ట్ర పెద్దల నిర్ణయాల మేరకు కార్యచరణ ఉంటుందన్నారు. అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా మాట్లాడుతూ గెలిచిన అభ్యర్థులు ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు సాగాలని, ఓటమి పాలైన వారు కృంగిపోకుండా రానున్న ఎన్నికల్లో సత్తా చాటేందుకు మనోధైర్యాన్ని కూడగట్టుకుని ముందుకు సాగాలని సూచించారు. అనంతరం గెలుపొందిన సర్పంచులు ఉపసర్పంచులతో పాటు వార్డు సభ్యులకు మెమొంటోలు అందజేసి శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కల్లూరి వెంకటేశ్వరరావు, జిల్లా కార్యవర్గసభ్యులు సలిగంటి శ్రీనివాస్, నరాటి ప్రసాద్, సరెడ్డి పుల్లారెడ్డి, దుర్గారాసి వెంకటేశ్వర్లు, వి.పూర్ణచందర్ రావు, మున్నా లక్ష్మికుమారి, కే సారయ్య, చంద్రగిరి శ్రీనివాసరావు, రేసు ఎల్లయ్య, ఎస్ డి సలీం, చంద్ర నరేంద్ర కుమార్, వాసిరెడ్డి మురళి, ముప్వా వెంకటేశ్వరరావు, బంధం నాగయ్య, ఉప్పుశెట్టి రాహుల్, మండల కార్యదర్శులు, జిల్లా సమితి సభ్యులు, నూతన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.





Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609